# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 29, డిసెంబర్ 2025 | 16 పేజీలు




## చిరుత దాడి..

గొర్రెల మంద పై దాడి, తీవ్ర గాయాలు

మరిమడ్ల వట్టిమల్ల లో చిరుత సంచారం

భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు

అప్రమత్తంగా ప్రజలు ఉండాలంటున్నా అటవీ అధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

2 లో..



2 లో..

## సర్పంచ్‌ల విజయమే కాంగ్రెస్ పార్టీ బలానికి.. నిదర్శనం

### ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తమ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించారని, వారి గెలుపే కాంగ్రెస్ పార్టీ బలానికి నిదర్శనమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియో జకవర్గ పరిధిలో ఇటీవల గెలుపొందిన సర్పంచ్‌లను ఆది వారం స్థానిక లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులైన అభ్యర్థులు 70 శాతం స్థానాల్లో విజయం సాధించారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని మరోసారి ఆదరించాలని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎన్నికల అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ తమ ఉనికి కోల్పోయిందని, అందుకే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కు సంబంధించిన నిధులను కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఖర్చు చేశారని, దాంతో పేద వర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీలు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు దీనిపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతనంగా విజయం సాధించిన సర్పంచ్‌లు



2 లో..

## ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

## కుక్కలు.... బాబోయ్ కుక్కలు

మతిస్థిమితం లేని కుక్కల విహారం

వింత వ్యాధులతో కుక్కల సంచారం

పట్టించుకోని అధికారులు, వైద్యులు

భయాందోళన చెందుతున్న ప్రజలు



2 లో..


वर्धमान बैंक | Vardhaman Bank | వర్ధమాన్ బ్యాంక్

VARDHAMAN (MAHILA) CO-OPERATIVE URBAN BANK LTD.

(Regd. No.1341)

Head Office : #8-2-351/N/1, Nishant House, 3rd Floor, Road No. 3, Banjara Hills Hyderabad - 500034, Ph. : +91 40 4666 4777

Email : ho@vardhamanbank.com Website : www.vardhamanbank.com

Prosperity Hum Se Hai

Grand OPENING

35 Years of Glorious Service

OF OUR 15th BRANCH AT

KARIMNAGAR

1-5-362, Ground Floor, Jubilee Kaman, Raghavendra Nagar Road, Karimnagar T.S. - 505001, Ph. : 86393 70510, 73865 17744

on Monday, 29th December 2025 at 12.15 pm

Chief Guest

Dr. M. Satchidananda Rao

Guest of Honour

Sri Prakash Chand Luniya, Sri Yogesh Gandhi, Sri Arvind Srimal, Dr. Sooryanarayana Reddy, Sri Mechineni Ashok Rao, Sri Gampa Venkat

All Are Invited

## సర్పంచ్‌ల విజయమే కాంగ్రెస్ పార్టీ బలానికి నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి..)

అంకితభావంతో విధులు నిర్వహిస్తూ,గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తమ వెంట ఉంటానని హామీ ఇచ్చారు.రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు పట్టణంలోని పురవీధుల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించగా,కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, నిశాంత్ రెడ్డి, శైలెందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి వేముల సుభాష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

**ధర్మపురి,ప్రభాతవార్త**

ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 30 మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకల్ని ఘనంగా నిర్వహించనుండగా,ఇట్టి వేడుకల కోసం దేవాలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పోటీ చేశారు.గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించాలని పాలకవర్గం, అధికారులు భావిస్తున్నారు. దేవాలయంలో క్యూలైన్లు ఏర్పాటు చేసి,విద్యుత్ దీపాలను అమర్చారు. అలాగే భక్తులకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాల వివరాలు. మంగళవారం ప్రాతఃకాలం 2.30 గం.కు శ్రీలక్ష్మీ సమేత యోగ,ఉగ్ర నరసింహ స్వామి,వెంకటేశ్వర స్వామి వార్ల మూలవిరాట్ లకు మహా క్షీరాభిషేకం.ఉదయం 4. గం.కు వైకుంఠ ద్వారం వద్ద పుష్ప వేదికపై ఆసీనులైన ముఘ్వరు స్వాములకు ప్రత్యేక పూజలు. ఉదయం 5.00 గం.కు ధర్మపురి శ్రీ పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి మహా స్వామిచే వైకుంఠ ద్వార దర్శన పూజ నిర్వహించిన అనంతరం ద్వార దర్శనం.ఉదయం 8. గం.కు పురవీధుల్లో ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమం. రాత్రి 7 గం.నుండి 11 గం.వరకు దేవాలయంలోని శేషప్పకళా వేదికపై భక్తి సంగీతవిభావరి. ఇట్టి కార్యక్రమాల విజయవంతం కోసం దేవస్థానం అధికారులు,పాలకవర్గం కొద్ది రోజుల నుండి కృషి చేస్తున్నారు.ముక్కోటి ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు హాజరవుతారని దేవస్థానం ఈవో తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాలకు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేవస్థానం ఈవో శ్రీనివాస్,పాలకవర్గం చైర్మన్ జక్కు రవీందర్‌లు కోరారు.

## చిరుత దాడి..

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

అటవీ ప్రాంతాల ప్రజలకు చిరుత పులి సంచారం కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మండలంలోని మరిమడ్ల గ్రామం శివారులో గొర్రెల మందపై శనివారం రాత్రి చిరుత పులి దాడి చేసింది. ఈ దాడిలో గొర్రెలకు తీవ్ర గాయాలు కాగా, గొర్రెను చిరుతపులి అటవీ ప్రాంతంలోకి లాకెళ్ళింది. గ్రామ శివారులో గొర్రెల కాపర్లు మందను ఉంచడంతో అర్ధరాత్రి పూట చిరుత పులి ఒక్కసారిగా దాడికి ఎత్తించడంతో గమనించిన గొర్ల కాపర్లు కేకలు వేయడంతో చిరుత పులి ఓ గొర్రెను అడవి ప్రాంతంలోకి ఎత్తుకెళ్లింది. గత రెండు రోజులుగా మరిమడ్ల వట్టిమర్ల గ్రామాల్లో చిరుత పులి సంచరించగా స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని చిరుతదాడిలో గాయపడ్డ గొర్రెలను పరిశీలించగా, ఈ దాడి చిరుత పులి అని నిర్ధారించారు. రాత్రి వేళలో పొలం దగ్గరికి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని, గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతంలో ఒంటరిగా ఎవరు రావద్దని అధికారులు సూచించారు. ఏది ఏమైనా రెండు రోజులుగా చిరుత సంచారంతో ఈ ప్రాంత ప్రజలు భయందోళనల మధ్య బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

# కుక్కలు.... బాబోయ్ కుక్కలు

**మతిస్థిమితం లేని కుక్కల విహారం**

**వింత వ్యాధులతో కుక్కల సంచారం**

**పీకుతున్న పిక్కలు**

**పట్టించుకోని అధికారులు వైద్యులు**

**భయాందోళన చెందుతున్న ప్రజలు**

**చొప్పదండి ప్రభాతవార్త**





చొప్పదండి పట్టణంలో వీధి కుక్కల విహారం రోజురోజుకు పెరుగుతుంది ఆ కుక్కలకు వింత వ్యాధులు సోకి మతిస్థిమితం కోల్పోయి విచిత్రంగా ప్రవర్తిస్తూ కనబడిన వారిని పిక్కలు తీస్తున్నాయి పిక్కలు తీస్తున్న అధికారులు వైద్యులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని పట్టణ ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు గత కొద్ది రోజులుగా చొప్పదండి పట్టణంలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగింది వీటిని అదుపు చేయడంలో మున్సిపల్ శాఖ విఫలమైందని పట్టణవాసులు పేర్కొంటున్నారు పశువైద్యాధికారులతో సంప్రదించి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు ఆదివారం ఉదయం చొప్పదండి పట్టణానికి చెందిన చిల్ల శ్రీకాంత్ ను ఇతర రాష్ట్రానికి చెందిన కూలీ విజయ్ వినాయకుడు కుక్కలు తీవ్రస్థాయిలో కరిచాయి తీవ్రంగా రక్తస్రావం కావడంతో వీరిద్దరూ చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు జిల్లా శ్రీకాంత్ కి గాయం ఎక్కువ అయిందని ఇక్కడ సూది మందు ఇవ్వలేమని స్థానిక వైద్యులు కరీంనగర్ కు వెళ్లాలని సూచించినట్లు తెలిసింది ఇంకొకరికి మాత్రం ఇక్కడే సూది మందు ఇచ్చారని పేర్కొన్నారు వీరి కుక్కలు చర్మ సంబంధిత వ్యాధులు సోకి రోడ్లపైకి వస్తున్నాయి కుక్కలు చిన్నపిల్లలను సైతం పీక్కతిని చంపిన సందర్భాలు గతంలో ఎన్నో చోటు చేసుకున్నాయి అధికారులు ఇప్పటికైనా స్పందించాలని పట్టణవాసులు కోరుతున్నారు కుక్కలను అదుపు చేయాలని వాటి ద్వారా ప్రాణం నష్టం జరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ నాగరాజును సంప్రదించగా తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు

## శ్రీకృష్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన రామయ్య

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త**

శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శ్రీకృష్ణ అలంకారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు ఈనెల 20వ తేదీ నుండి పర్ణశాల దేవాలయంలో స్వామి వారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు అధ్యయనోత్సవాల్లో 9వ రోజు శ్రీకృష్ణ అవతారంలో దర్శనమిచ్చిన రామయ్యను పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమం సాయంత్రం స్వామివారిని పల్లకిలో పెట్టి తిరువీధి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ వేద పండితులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం

**అక్రిడేషన్ల జీవో 252 ను సవరించేందుకు తక్షణ చర్యలు**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**కు టి జే ఎఫ్ జర్నలిస్ట్ బృందం వినతి**

**ఖమ్మం డిసెంబర్ 28, ప్రభాత వార్త :**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో సుదీర్ఘ సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల వ్యవధిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు వేసుల బాటు లేదని, బిలో పవర్టీ కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అవసరం ప్రభుత్వం పరిశీలిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందించడం జరిగింది.జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు గతం మాదిరిగా అర్హులైన వారందరికీ అందివ్వాలని, 252 జీవోను సవరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఒకే విధమైన కార్డులను అర్హులైన వారందరికీ అందివ్వాలని, కార్డుల జారీలో కోత విధించే జీవోను తక్షణమే సవరణ చేయాలని, అదేవిధంగా జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ.. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు జారీ చేసే అంశంలో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉంటే వాటిని పరిగణంలోకి తీసుకొని సవరణ చేస్తామని, జీవో 252 వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే వాటిపై తక్షణ చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు అంశంలో సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అవకాశం లేదని, బిలో పవర్టీ కింద ఇళ్ల స్థలాలు కావాలంటే పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను క్రోడీకరించి, సొసైటీ ద్వారా ఇవ్వాలనే ప్రతిపాదన పై మరింత న్యాయ నిపుణులతో సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం బిలో పవర్ టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో పరిశీలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, దుంపల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, కె .హరీష్, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నాయకులు కళ్యాణ్, సాయి, పానకాలరావు, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, సాక్షి నాగేందర్, నల్లమోతు శ్రీనివాస్, వి5 యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గోనె సోలోమెన్ రాజుకు కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలి

**-ప్రొటెస్టంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధులు డిమాండ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గోనె సోలోమెన్ రాజుకు కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలని ప్రొటెస్టంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేశారని, అయినప్పటికీ నేటి వరకు గుర్తింపు రాలేదని తెలిపారు. ఇప్పటికైనా తమ బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్‌కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రొటెస్టెంట్ చర్చిల సీనియర్ పాస్టర్లల్లో మరికొందరికి వివిధ కార్పొరేషన్‌లలో వైస్ చైర్మెన్‌లు, డైరెక్టర్లు, ఇతర పదవులల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ పెద్దపల్లి (జెపిసీ) అధ్యక్షుడు కేఎం.లూకస్, ప్రధాన కార్యదర్శి



ఈ కిస్టడస్, కోశాధికారి ఎం.దివాకర్, ఉపాధ్యక్షులు పీ.రవి, జాయింట్ సెక్రటరీ జీ.మధు, సభ్యులు జీ.కమలాకర్, జీ.ప్రసాద్, జీ.సురేష్, ఎం.సురేష్‌బాబు, వీ.డానియల్, బీ.ప్రభాకర్, డీ.ప్రేమ్‌కుమార్, కే.నరోత్తమరెడ్డి, సీహెచ్ సామ్సన్, సలహాదారులు యూ. సుధాకర్, టీ. జయరాజ్, వీ.డేవిడ్, ఏ.కరుపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజమ్ డేవిడ్, బీ.ఈలీయా ఉన్నారు.

# గొల్లపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

**-దంపతుల మృతి..ఘటన స్థలంలో భార్య,ఆసుపత్రిలో భర్త మృతి**

**-పోలీస్ కారులో తీసుకెళ్లినా దక్కని ప్రాణం**

గొల్లపల్లి, ప్రభాతవార్త :





గొల్లపల్లి శివారులో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం లో మండలం లోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన దంపతులు మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట శివారులో ఆదివారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన దంపతులు మృతిచెందన్నట తో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు అబ్బాపూర్ గ్రామానికి చెందిన రెడపాక లింగయ్య, లచ్చవ్వ దంపతులు ద్విచక్ర వాహనం పై గొల్లపల్లి మీదుగా జగిత్యాల వైపు వెళ్తున్నారు. జగిత్యాల నుండి ధర్మారం వైపు వెళుతున్న టవేరా వాహనం మండల కేంద్రంలోని గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న రెడ్డపాక లచ్చవ్వ అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకోగా రెడపాక లింగయ్య ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో మండల కేంద్రంలోని పోలీసు కారులో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రెడపాక లింగయ్య ఆసుపత్రిలో మృతి చెందాడు.కాగా లింగయ్య సుతారి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. లింగయ్య కోడలు రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. సంఘటన స్థలాన్ని ధర్మపురి సిఐ ఏ రామ నర్సింహారెడ్డి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కథలాపూర్-ప్రభాతవార్త:

కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు , ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, రాష్ట్ర చేనేత కార్యదర్శి పులి హరి ప్రసాద్ మాట్లాడుతూ, 1885 డిసెంబర్28 వ తేదీన అంటే దేశానికి స్వతంత్రం రాకముందు స్వతంత్రానికి పునాదులు వేసి స్వతంత్రం సాధించేవరకు బ్రిటిషర్ల గన్నులకు,వెన్నులు చూపని ధైర్యవంతులు పోరాటయోధులు గల పార్టీ దేశంలో ఏదైనా ఉన్నదని అంటే అది ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పక తప్పదు, ఆ సమయంలో క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం, వంటి ఉద్యమాలను అహింస యే ప్రధాన ఆయుధంగా దేశాన్ని ఐక్యం చేసి. దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తెచ్చిన ఘనత కేవలం మహాత్మా గాంధీ కే చెందుతుందని, మహాత్మా గాంధీ గారిని ప్రపంచ దేశాలు స్ఫూర్తిదాయకంగా తీసుకుంటే. నేడు కొందరు స్వార్థ రాజకీయ నాయకులు తన పేరుతో గల ఉపాధి హామీ పథకం నుండి ఆయన పేరును తీసివేసి అందులో పేదలకు వర్తించే సంక్షేమ నిధులకు గండి వేసే ప్రయత్నం చేస్తున్నారని, అది ఎంత మాత్రం సరైన పద్ధతి కాదని అన్నారు, దేశానికి స్వతంత్రం సాధించిన పార్టీ మనకు స్వతంత్ర



తెలంగాణను అందించిన పార్టీ ఎప్పుడు ఎల్లప్పుడూ ప్రజల అభీష్టం మేరకే పని చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు ఇటి ఆవిర్భావ వేడుకల్లో, సీనియర్ నాయకుడు వెలిచాల సత్యనారాయణ,కథలాపూర్ మండల్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు న్యావ నంది శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శంకర్, బీసీ సేల్ అధ్యక్షులు లింగగౌడ్, మైనార్టీ సేల్ అధ్యక్షులు ముబీన్, మండల్ కార్యవర్గ సభ్యుడు జవ్వాజి రవి, ఏఎంసి డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి,కరవు గంగాధర్, నాయకులు లింగరావు, శ్రీనివాస్,తక్కళ్లపెల్లి సర్పంచ్ భూపెల్లి రాజగంగారాం, పెగ్గెర్ల సర్పంచ్,కంటాల నరేష్,లవన్ కుమార్,ఎండీ నాసిర్, కస్తూరి నరేష్, మ్యాదారవేణి రాజు,రంజిత్, సతీష్, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో పైలెట్ ప్రాజెక్టుగా మహబూబాబాద్ జిల్లా ఎంపిక

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్28,ప్రభాతవార్త:

యూరియా పంపిణీలో మహబూబాబాద్ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని రైతువేదికలో ఎరువుల డీలర్లకు యూరియా బుకింగ్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కొరకు ఇబ్బంది పడకుండా వ్యవసాయ శాఖ యూరియా బుకింగ్ యాప్‌ను తీసుకొచ్చిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి వద్ద నుండే జిల్లాలో అన్ని ఎరువుల దుకాణాలలో అందుబాటులో ఉన్న యూరియాను తాము సాగుచేసే పంటలకు బుకింగ్ చేసుకొని పొందవచ్చని తెలిపారు. యూరియా అవసరం ఉన్న వారు ప్లే స్టోర్ నుండి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని రైతు లాగిన్‌లో తమ దగ్గరగా అందుబాటులో యూరియా ఉన్న డీలర్ వద్ద పొందవచ్చని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## చందుర్తి సింగిల్ విండో సీఈవో గంగారెడ్డి మృతి

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగల్ విండో) సీఈవోగా పనిచేసిన ఎగమామిడి గంగారెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు, గంగారెడ్డి చందుర్తి సహకార సంఘం సీఈఓ గా 1987 నుంచి 37 సంవత్సరాల పాటు పనిచేసి సంఘం అభివృద్ధితోపాటు, రైతులకు సేవలు అందించాడు, గత ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శ్వాస అందక పోవడంతో మృతి చెందాడు, గంగారెడ్డి మరణించిన విషయాన్ని తెలుసుకున్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఆది శ్రీనివాస్ వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, గ్రామ సర్పంచి దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నేతి కుంట జలపతి తదితరులు ఉన్నారు.

## బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన బండారి వెంకటేశం (50) అనే వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బండారి వెంకటేశం తన ఇంటి నుండి శనివారం మధ్యాహ్నం వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని ఆచూకీ కోసం వెతకగా పెగడపల్లి గ్రామ శివారులో గల ఒక రైతు బావిలో మోటార్ సైకిల్ తన నడుము కట్టుకొని మృతుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తాగుడుకు బానిసై జీవితం విరక్తి చెందిన ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య బండారి గంగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రామగిరిలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:



జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామగిరి మండలంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎందరో మహనుభావుల ఆలోచనతో ముందుకు సాగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమం, పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. నేటి పరిస్థితుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తి గా నిలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింతగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తోట చంద్రయ్య, ముస్త్యల శ్రీనివాస్, తీగల సమ్మయ్య, బాబురావు, కొరకొప్పుల తులసిరాం గౌడ్, కాటం సత్యం, ఓదె సది, వేగోళపు శ్రీనివాస్ గౌడ్, బంకు మల్లేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్

## ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య

కథలాపూర్ ప్రభాతవార్త
సిరికొండ, డిసెంబర్ 28 :

వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్129 వ కార్యక్రమాన్ని ఆదివారం బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్ లో అందరు వీక్షిoచేలా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. మన్ కీ బాత్ 129 వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఖిఆపరేషన్ సిందూర్ఖి ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో మహా కుంభమేళాకు కోట్లాదిమంది తరలివచ్చారని, ఆ సంఖ్యను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని పేర్కొన్నారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపించారని పేర్కొన్నారు.



అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ, మహిళల క్రికెట్ జట్టు మొదటి సారీ ప్రపంచ కప్ ను కైవసం చేసుకుందని భారతీయ ఆడబిడ్డలు ఉమెన్స్ బ్లైండ్ ట్వీ ట్వంటీ ప్రపంచ కప్ గెలుచుకుని చరిత్రను లిఖించారని. పారా అథ్లెట్స్ ప్రపంచ ఛాంపియన్ లో ఎన్నో పథకాలను గెలుపొందారని అన్నారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026 లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు రైతుల పక్షపాతి కేవలం భాజపా మాత్రమేనని, గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి దేశాభివృద్ధి కేవలం భాజపా తోనే సాధ్యమని పేర్కొన్నారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ యుగ పురుషుడని, రైతులు, విద్యార్థులు, దేశ ప్రజల కోసం దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసే మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని. మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా భారత ప్రతి పౌరుడికి మన దేశాన్ని అభివృద్ధి చేసిన గొప్పతనాన్ని, దేశాభివృద్ధిని, ఔన్నత్యాన్ని చెప్పడం ద్వారా సగటు భారతీయుడు కలలను నెరవేర్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వా లక్ష్మీ నర్సయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, కోపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ మోతె గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు బద్రి సత్యం, ఎడమల వినోద్ రెడ్డి, బండ అంజయ్య, పెంట నరసయ్య, తెడ్డు గంగాధర్, వడ్డాటి సునీల్, కాసోజీ ప్రతాప్, కథలాపూర్ మహేష్, నరెడ్ల రవి, ఆరే శివ, సర్పంచులు ధర్మపురి స్వప్న జెలందర్, గుంటుక మనోహర్, మల్యాల రమేష్, చింధం సుధాకర్, ప్రసాద్, జలపతి రెడ్డి, ఎస్ ఎవ్రెడ్డి, ప్రమోద్, వీరేందర్, మహేష్, సాయి రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## భీమారంలో మిన్నంటిన కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి నాయకత్వంలో ఘనంగా జరిగింది. భీమారం మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలోనూ, ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలతో 141 సంవత్సరాలుగా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న సంక్షేమ పాలన, ప్రజా ప్రగతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తీరును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కురి నరేష్, జిల్లా నాయకులు ఉరుమట్ల లక్ష్మన్, నీరటి మల్లేశం, బీసీ సెల్ అధ్యక్షుడు ముంజ కిషన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్, అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్, సర్పంచులు చెక్కపెల్లి స్వాతి–సంజీవ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు పుల్లూరి ఉమారాణి–దేవయ్య, బొమ్మెన ప్రశాంత్, ఉపసర్పంచులు జల మనోజ్, బింగి స్వామి మహేష్, కంచి రమేష్, సీనియర్ నాయకులు, చెక్కపెల్లి శంకర్, ఆవ శంకర్, పెద్దిరెడ్డి స్వామి, పుట్ట రాజేందర్, ఉత్కం శంకర్, కొత్తపెల్లి అజేయ్, బందెల గంగాధర్, అడ్లగట్ట ప్రేమ్, బందెల మధు, సుధీర్, రాకేష్, రెడ్డి, మహేష్, వినోద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన జిల్లా అధ్యక్షుడి నియామకం

మేడిపల్లి / భీమారం, ప్రభాతవార్త :

మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన చెన్నమాధవ్ గోపిరాజ్ ని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్రకోఆర్డినేటర్ కమల్ గౌడ్ ద్వారా ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా చెన్నమాధవ్ గోపిరాజ్ మాట్లాడుతూ తన నియామకం కై కృషి చేసిన జోగినిపల్లి సంతోష్ కుమార్, రాఘవ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ రహీం, శ్రీపతి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు వెంకట్రావుపేట విద్యార్థి ఎంపిక

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ వెంకట్రావుపేట పాఠశాల విద్యార్థి జాల గణేష్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ఇటీవల జిల్లా స్థాయి పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన గణేష్‌ను ప్రధానోపాధ్యాయుడు రాళ్లబండి రవీందర్ రెడ్డి హర్షాత్మకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా మెరిసి పాఠశాలకు పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థికి కఠిన శిక్షణ అందించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ కిషోర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, ఏఏపీసీ చైర్మన్ పల్లి స్వప్న, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు జాల గణేష్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ బస్టాండ్ ఇన్ గేట్ ముందు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, డిసెంబర్ 28 ని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన మేడిపల్లి మండలాధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. దేశ ప్రగతికి, పార్టీ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. దేశానికీ స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ, విజయవంతంగా ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మండల గుగ్గిళ్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ సీనియర్ నాయకులు. దాసరి శంకర్ ఊరుమడ్ల నరసయ్య మార్గం నరసారెడ్డి ముస్కెం జలంధర్ గౌడ్ మరీపేల్లి స్వామి గౌడ్ అంకం ప్రభాకర్ , రాజేష్ క్రాంతి గౌడ్ ఎండి అన్వర్, ప్రేమ్ సాగర్ రాజేష్ గౌడ్ జంగిలి నరేష్ ,శంకర్ ముస్కెం నారాయణ యూత్ సభ్యులు మధుకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా అన్నకూటోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నకూటోత్సవం కార్యక్రమం అర్చకులు బిర్నంది నరసింహ చారి వైదిక నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. పట్టణానికి చెందిన జీవన్ రెడ్డి నవ్య దంపతులు కైంకర్య దాతలుగా వ్యవహరించగా మాజీ ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య ఆండాల్ గోష్టి బృందం, భక్తులు, మహిళలు పాల్గొన్నారు

# అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :

లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథుని వివాహమాడిన ఈ పవిత్ర ధనుర్మాసంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణ కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో జగద్గురువు హంపిఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ శ్రీమాన్ తల్లపాక హరి నారాయణ చార్యులు (తలపాక వంశస్థులు) కన్యదాతలుగా, హిందూ ధర్మ ప్రచార పరిషత్ భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నాము వైదిక కార్యక్రమాలు పట్టణ పురోహితులు బ్రహ్మశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో నిర్వహణ అధ్యక్షులు క్నట్క జగదీశ్వర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ గోసికొండ కుమార్ స్వామి, బండి సురేష్



రుద్ర సుధాకర్, కటుకం రవి భీమనాతి రమేష్ కటుకం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ ఆపరేటర్ నాయకుడైన వేళ

## -ప్రజా సేవకుడిగా సర్పంచిగా గెలిచిన తొగరు శ్రీనివాస్,వార్డు మెంబర్ గా మేకల శంకర్

## -మంచి మనసుకు పట్టంకట్టిన ప్రజలు జూలపల్లి సిటీ కేబుల్ ఎండి ఆరేళ్ళ సంపత్ గౌడ్

జూలపల్లి,ప్రభాతవార్త:



కేబుల్ ఆపరేటర్ నాయకుడైన వేళ ఆదివారం కేబుల్ ఆపరేటర్లు కలిసి పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తొగరు శ్రీనివాస్,తేలుకుంట వార్డు సభ్యులైన మేకల శంకర్ లను జూలపల్లి సిటీకేబుల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూలపల్లి సిటీ కేబుల్ ఎండి ఆరేళ్ళ సంపత్ గౌడ్ హాజరై సర్పంచిని, వార్డు మెంబర్ ని శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా సిటీ కేబుల్ ఎండి మాట్లాడుతూ ప్రజా సేవకుడిగా సర్పంచిగా గెలిచిన తొగరు శ్రీనివాస్,వార్డు సభ్యులుగా గెలిచిన మేకల శంకర్ లను తమ సహచర కేబుల్ ఆపరేటర్ కావడం గర్వంగా ఉందని అన్నారు.మంచి మనసుకు పట్టంకట్టిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలిగేటి శ్రీనివాస్,గసికంటి గంగయ్య, అమీర్ శెట్టి మురళి,రాములు,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని జిఎంకు వినతి

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆధ్వర్యంలో రామగిరి మండలం సెంటనరీ కాలనీ జోన్ 1లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావుకు మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి వినతిపత్రం అందజేశారు. జోన్ వన్‌లో వాటర్ ప్లాంట్ లేక త్రాగునీటికి కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారని, వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో జల్లారం మాజీ ఎంపిటిసి బానోత్ చందు నాయక్, కే.పాండు ఉన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శన

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం ఆదివారంపేటలో పలు బాధిత కుటుంబాలను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఆదివారం పరామర్శించారు. గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ తాత ఇల్లందుల లింగయ్య ప్రథమ వర్ధంతిలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కన్నూరి నర్సింగ రావు కుమారుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, దేవనూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# మాదిగ జాగృతి జిల్లా కమిటీ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా మాదిగ జాగృతి సంఘం ఎన్నికయ్యింది. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎదుళ్ల శంకరయ్యను, ఉపాధ్యక్షుడిగా ఆవునూరి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్, కార్యదర్శిలుగా బూడిద మహేందర్, క్రజెకర్ బాబు,కోశాధికారిగా రమాకాంత్, కమిటీ సభ్యులుగా కాదాశి రమేష్, కుక్క అవినాష్, ఆషాడం ముకేశ్, ఆషాడం విక్రమ్, సతీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ గతంలో చేపట్టిన సాంస్కృతిక ఉద్యమాన్ని మళ్లీ పూర్వ వైభవంతో కొనసాగించే దిశగా గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. మాదిగ జాగృతి సంఘంను గ్రామ గ్రామానికి విస్తరించి, బలమైన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గుర్తించి, ఉద్యోగులు, విద్యావంతులు, యువత, నాయకులను కలిసి రావాలన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ, సమష్టిగా పనిచేస్తామన్నారు.

# బ్యాట్,బాల్‌లతో మత్తుకు చెక్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



నేటి సమాజంలో యువత మత్తు పదార్థాల మాయలో పడిపోతున్న వేళ ఆట ఆయుధం, క్రీడే పరిష్కారం అనే నినాదంతో కోరుట్ల పట్టణంలో నిర్వహించిన అజార్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ యువతకు కొత్త దారిని చూపిందని ఎస్సై చిరంజీవి అన్నారు . ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మోమిన్‌పుర జట్టు, షాహిద్ 11 జట్టు తలపడగా, షాహిద్ 11 జట్టు విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన షాహిద్ 11 జట్టుకు రూ.80వేల నగదు బహుమతి, రన్నర్‌అప్‌గా నిలిచిన మోమిన్‌పుర జట్టుకు రూ.40వేల నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కోరుట్ల ట్రస్మా అధ్యక్షులు ఏం.ఏ బారి, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ముక్రం బైగ్, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుజాయిత్ అలీ, ఖలీల్ పాషా లు నిర్వాహకులు ఆర్షద్, రిజ్వాన్, సోనా, హస్సన్, సిరికొండ మస్జిద్ ఉపాధ్యక్షులు ముజీబ్, అత్తర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కథలాపూర్ ఉప సర్పంచ్

## -కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కథలాపూర్ ఉప సర్పంచ్ చెట్ పల్లి ప్రసాద్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం కండువా కప్పికాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఉప సర్పంచ్ ప్రసాద్ తో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు వార్డు సభ్యులు బింగి వాణి సాయబ్ (6 వ వార్డ్ మెంబెర్ ), బాపూరపు దేవేందర్ (11 వ వార్డ్ మెంబెర్ ), గన్నరపు శ్రీనివాస్, తోగిటి దామోదర్, తోగిటి శ్రీనివాస్,హరిబ్రహ్మం,పోడేటి తిరుపతి, మార్గం గంగాధర్, గోడిసేలా శ్రీకాంత్, బావు నవీన్ శ్రీరాముల సాయికృష్ణ, చెట్పల్లి గణేష్,బత్నాతే సంతోష్, వాసం సిద్ధివినాయక్, తోగిటి రవి, తోగిటి సంతోష్,కోరేపూ జీవన్, నల్ల నిఖిల్, చిట్యాల వెంకటేష్, నల్ల రాజు, నల్ల సతీష్, చెట్పల్లి లక్ష్మణ్, బాపురపు మహేష్, నల్ల అజయ్, ఆకుల శ్యామ్, రాయి కంటి శంకర్, తొగిటి సంతోష్, తొగిటి సత్యనారాయణ, పలువురు కథలాపూర్ గ్రామ వివిధ పార్టీల కు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై సుమారు 50 మంది యువకులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాయితి నాగరాజు, మునురుకాపు జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జవ్వాజి రవి, కథలాపూర్ గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కస్తూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో 1991 92 సంవత్సరంలో 5 వ తరగతి కలిసి చదువుకున్న విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఎ1 గోల్డన్ ఫంక్షన్ హాల్ లో కలుసుకొని చదువుకున్న నాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులు లోక లింగారెడ్డి, సింగిరెడ్డి మోహన్ రెడ్డి ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువలతో ఘనంగా సన్మానం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కోడం పరమేశ్వర్,కొంజర్ల సంతోష్, ఒల్లజి శ్రీనివాస్,తుమ్మ సత్యనారాయణ,కొండ మల్లేశం, శ్రీను,రాజేశం,కోడూరి సునీత, వరాల స్వరూప,శ్రీలత, విజయలక్ష్మి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవం

**చిట్యాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుకు చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ మేడిశెట్టి ఉమాశంకర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మరగొని ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఇబ్రహీం, బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్, బొబ్బల రామ్ రెడ్డి, జిట్టా శేఖర్, గంగాపురం గణేష్, రెముడాల మధు, జిట్ట స్వామి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చూడాలి

**రాష్ట్ర కమిషనర్ను కలిసిన ఆర్యవైశ్యులు**




**నార్కెట్పల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త** ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చూసే వాచ్ డాగ్ లా సమాచార హక్కు ప్రజావేగుల న్యాయ సేవా సమితి కార్యకర్తలు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం నార్కట్పల్లి వివేరా హోటల్ వద్ద తెలంగా ణ రాష్ట్ర సమాచార కమీషనర్ దేశాల భూపాల్ ను మండల ఆర్యవైశ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు అయ్యేలా సమాచార కార్యకర్తలు వాచ్ డాగ్ లా పని చేసి ప్రభుత్వ పథకాల అమలు ను పర్యవేక్షించి, ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా చూసి అక్రమాలను బయట పేట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి మండల అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ ,కోశాధికారి బండారు శ్రీనివాస్, కార్యదర్శి కందగట్ల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి బండారు రమేష్ సమాచార కార్యకర్తలు,అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**చింతపల్లి డిసెంబరు 28 ప్రభాత వార్త :**

మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల డీలర్లు కొక్కొండ్ల నారాయణ, మహ్మద్ నఫీసా సలీమ్,పొట్టుముతు గోవర్ధన్,పున్ రెడ్డి అశోక్ రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ముద్దం వెంకటయ్య,చెట్టిమల్ల గోవర్ధన్,బొడ్డు యాదగిరి, రేణుకుంట్ల వజ్రమ్మ వెంకటయ్య,పొగాకు ఈశ్వరప్ప ఆదిమూలం మహేష్,వూరే సత్యనారాయణ, రామావత్ కేశ్యానాయక్ ,వడ్త్య హనుమా నాయక్, పొట్టుముత్తు గోవర్ధన్, కాసారపు మమత రమేష్, దెంది సరిత శేఖర్ రెడ్డి,తోకల లింగయ్య, పుప్పాల శ్రీనివాస్, ఉజ్జిని లక్ష్మణ్ రావు,షేక్ జహంగీర్, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, జంగిటి కృష్ణ, మేకల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడ కుల బలోపేతానికి కృషి చేస్తాం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:**



కేంద్రంలోని బోజ్జనాయక్ తండాలో ఆదివారం లంబాడా కుల సంఘం కమిటీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు బానోత్ పర్తి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల్లో కమిటీ అధ్యక్షులుగా బానోత్ సునీల్, జరుప్ల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బానోత్ యోగి, కార్యదర్శిగా అజ్మీర రమేష్, కమిటీ సలహా దారులుగా బానోత్ రవి, జరుప్ల రమేష్ లు ఎన్నికై బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. లంబాడా కుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధి, ఐక్యత, విద్యాఉద్యోగ అవకాశాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తండా అభివృద్ధితో పాటు యువత సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కమిటీ ఎన్నిక విజయవంతంగా జరగడంపై కుల పెద్దలు, మహిళలు, సంఘ సభ్యులు నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జగన్ నాయక్, కపిల్, రాజేందర్, లలెందర్, రవి, గోపాల కృష్ణ, జవహర్ నాయక్, రాహుల్, రఘు, జీవన్, కరణ్ సింగ్, భజ్జా నాయక్, నరాణ్ సింగ్, నాగరాజు, కళ్యాణ్, రాజేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ కాంగ్రెస్ వేడుకలు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



141 వ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నోజు సూర్యనారాయణ కొబ్బరికాయ కొట్టి జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన ఇచ్చిన ఘనత శ్రీమతి సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమైందని అన్నారు. 10 సంవత్సరాలు పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అంధకారంలో నెట్టిందన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం పలు సంక్షేమ పథకాలతో అభివృద్ధి బాటలో నడుస్తుందని భగవాన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను నాయకులు మిల్కూరి ఐలయ్య, రుద్రారపు మమత, దొంతరబోయిన కుమార్, కట్టెకోళ్ల వెంకటేష్, మూడు వీరేష్, బూస సాంబయ్య, ఎస్కే జాకీర్ హుస్సేన్, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## వైశ్య లైమ్ లైట్ అవార్డు అందుకున్న వీరవెల్లి శ్రీలత

**నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త**

వైశ్య లైన్ లైట్ అవార్డుకు ఎంపికైన నేరడిచర్లకు చెందిన వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు జయ వాడ అట్రా లాక్స్ కన్వెన్షన్ లో జరిగిన ఒక కార్య క్రమంలో జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ తాతయ్య తో కలిసి దేవకి వాసుదేవరావు చేతుల మీదుగా అవార్డును ర్డు మహిళల కు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. వీరవెల్లి శ్రీలత ఇప్పటివరకు పలు నిర్వహిస్తూ పాల్గొంటూ అవార్డులు రివార్డులు కైవసం చేసుకున్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుంటూ తమ ప్రతిభను చాటుకుంటూ సమాజ సేవలో పాల్గొంటూ ఆదర్శంగా నిలవాలని కోరారు, తనకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# మెట్‌పల్లి వార్త



## సమాజాభివృద్ధిలో మహిళలే కీలక పాత్ర

**డాక్టర్ గడ్డం త్రివేణి రెడ్డి**






**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** సమాజాభివృద్ధిలో మహిళలే కీలక పాత్ర పోషిస్తారని డాక్టర్ గడ్డం త్రివేణి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జయంతోత్సవాల సందర్భంగా పట్టణంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ లో సప్తశక్తి సంఘ్ అనే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇట్టి కార్యక్రమానికి డాక్టర్ గడ్డం త్రివేణి రెడ్డి సభాధ్యక్షురాలుగా వ్యవహరించారు. అలాగే వక్తలుగా... బాజోజి పద్మ, గంగుల లావణ్య లు వ్యవహరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో మహిళల పాత్ర కీలకమన్నారు. ప్రపంచానికి మహిళ తల్లిగా, భార్యగా, యజమానురాలిగా గొప్ప పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. భగవద్గీతలో... శ్రీకృష్ణ పరమాత్మ కీర్తి శ్రీ వాచా నారీ నామ స్మృతిర్ మీద దృతీక్షమా..! స్త్రీలలో ఉన్నటువంటి కీర్తిని, యశస్సును, వాక్కును, వారి యొక్క క్షామాబివృద్ధిలో ఉన్న శక్తిని నేనే అని శ్రీకృష్ణ పరమాత్మ బోధించడం జరిగిందన్నారు. కార్యక్రమానంతరం మహిళలు పట్టు, పసుపు, బొట్టు, తాంబూలం, శాంతి మంత్రంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ మాతృమండలి అధ్యక్షులు బబ్బురి లక్ష్మి, అసురీ జ్యోతి సుమారు 350 మంది మహిళలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని పేర్కొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్య క్రమంలో జోన్ చైర్మన్ పోలీస్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు దొంతుల ఆంజ నేయులు, మహాజన్ నర్సింలు, పోహార్ తుకారం, క్లబ్ సెక్రటరీ జైపాల్ రెడ్డి, క్యాషియర్ వేములవాడ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## చీర్లవంచ సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామ సర్పంచ్ వేల్పుల రేణుక రాజు,ఉప సర్పంచ్ బిమరి లక్ష్మి శ్రీ స్వామి లను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,మండల అధ్యక్షులు గజబింకర్ రాజన్న లు ఘనంగా సన్మానించారు.ఈ మేరకు సన్మాన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో నాయిని ప్రభాకర్ రావు,రామచంద్రారెడ్డి లు చేరగా జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ చీర్లవంచ గ్రామ నూతన పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గజబింకర్ రాజన్న,మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ అవధూత మహేందర్,కమలాకర్ రావు,పాపారావు,గంగు సంపత్,దేవయ్య మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు దుంద్రపల్లి వెంకటేష్,పార్టీ యూత్ నాయకులు నెల్లుట్ల మహేష్, శేఖర్,మధు,శ్రీకాంత్,రమేష్,సామనపల్లి మధు, పవన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గడ్డి లచ్చపేట గ్రామ అభివృద్ధికి అండగా ఉంటాం

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం కాంగ్రెస్ గండి లచ్చపేట ఉప సర్పంచ్ పుట్ట భాను,వార్డు మెంబర్లు,వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీరు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలన పై నమ్మకంతో తమ గ్రామభివృద్ధి కోరుకొని పార్టీ లో చేరిన వారికి అండగా ఉంటాము అని భరోసా కల్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ పుట్ట భాను, వార్డు సభ్యులు కుక్కల ఉమా, బామ్మ గారి వజ్రవ్వ ,బల్లెపు జలంధర్, బామ్మ గారి పరుశురాములు, బల్లెపు నరసయ్య, బల్లెపు సత్తయ్య, కర్రోళ్ల రాములు, కుక్కల సుధాకర్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్, పూర్మాని రాం లింగారెడ్డి,వెంకట్ రెడ్డి,గంగాధర మహిపాల్,ఇందిరమ్మ కాలనీ మాజీ సర్పంచ్ బైరి రమేష్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు..

## వార్డు సభ్యులకు ఘన సన్మానం

బీబీనగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం అద్యక్షులు ఆకుల రవిందర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా, బీబీనగర్ గ్రామపంచాయితి ఎన్నికలలో విజయం సాధించిన మున్నూరు కావు వార్డు సబ్యులతో పాటు కాంగ్రేస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్షి శ్రీ రవిందర్, కాసుల వరలక్షి శ్రీ మహెష్ గౌడ్, ఆకుల దివ్య మేగోటి, పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ .మోయిన్ పుషగుచ్చాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరసింగ్ రావు, సుక్క సుదర్శన్, పెంచికల శ్రీనివాస్, కటికం నరసింహ్మా, ఆవుల నరసింహ్మా, ఇప్ప రమేశ్, ఉెప్పలంఆకుల రఘు, బీరం దశరథ, పెంచికల నాగరాజు, ఉప్పలంచి నరసింహ్మా తదితరులు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట ప్రభాతవార్త



:ఇల్లంతకుంట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.అధ్యక్షులు భాస్కర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.అనంతరం గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రపంచములో గణమైన చరిత్ర ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు మామిడి రాజు,మల్లేశం,నవీన్, నాయకులు రాజేందర్ రెడ్డి,పసుల వెంకట్,పుష్పల రెడ్డి, కార్తీక్,జమాల్,పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్సయ్య గౌడ్ అధ్వర్యం లో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.శ్రీ భవానీ ఐ క్లినిక్ !! ఆప్టికల్(సిరిసిల్ల) వారి సహకారంతో గ్రామ పంచాయతీ వద్ద ఉచిత కంటి శిబిరంను సర్పంచ్ ఏర్పాటు చేశారు.ఈ ఉచిత శిబిరంలో గ్రామస్థులకు డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య,వార్డ్ మెంబర్ లు గుండి శారద,బుర్ర భారతవ్వ,రాధ వినయ్,ఖాదర్ ,గ్రామ ప్రజలు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, గడ్డమీది శ్రీనివాస్,దాసరి అంజనేయులు,గుండి పర్శరాములు,ఎండి . హనీఫ్,గుగ్గిళ్ళ శ్రీనివాస్, గుగ్గిళ్ళ అభిషేక్,దాసరి గణేష్,గుగ్గిళ్ళ శరత్ తదితరులు పాల్గొన్నారు..

## సుందరయ్య నగర్ లో కంటి ఉచిత వైద్యం శిబిరం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



:పట్టణంలోని సుందరయ్య నగర్ లో బిజెపి పట్టణ కార్యదర్శి సూరం వినయ్ ఆధ్వర్యంలో శ్రీ వర్ష హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలకు సెల్ ఫోన్లు చూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.కంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవ చేయాలన్నారు




## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు .వందేమాతరం గీతం ఆలపించి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత దేశ ప్రజలకు అండగా 140 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయి అన్నారు. ఆనాడు గాంధీ నేతృత్వంలో స్వాతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు .జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ,మన్మోహన్ సింగ్ భారత ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు ు.నాలుగు కోట్ల ప్రజల కోరిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది అన్నారు. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు సంగీతం శ్రీనాథ్ , కోనరావుపేట మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సెస్ డైరెక్టర్ సుధాకర్, బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, మైనారిటీ సెల్ నాయకులు సాహెబ్, ఎస్సీ సెల్ నాయకులు ఆకునూరి బాలరాజు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, అమర్ , గాజుల సాగర్ , బైరి రమేష్ , చందన, సీనియర్ నాయకులు పత్తిపాక లక్ష్మీ శ్రీరాజం, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా బాలరాజ్ గౌడ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ నాగపురి బుచ్చెల్లి బాలరాజు గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారము మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు సమావేశమై మండల సర్పంచ్ ల ఫోరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షులుగా బాలరాజ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా రాజేశ్వరరావు నగర్ కాలనీ, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ లు పిట్ల బాబు, దుంపల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కమ్మరి గంగ సాయవ్వ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాప గారి వెంకట స్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, పార్టీ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, గంద్యాడపు రాజు, వంగ సురేందర్, మహేందర్ గౌడ్, శేఖర్ గౌడ్, మల్లేష్ యాదవ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అడ్డగూడూరు, డిసెంబర్ 28 ప్రభాత వార్త:

మండలంలోని కోటమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 26 సంవత్సరాల అనంతరం ఒకేచోట చేరిన పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ సందర్భంగా అప్పటి గురువులను పూలు చల్లుతూ ఘనంగా స్వాగతించి, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థుల విజయాల్లో గురువుల పాత్ర అమూల్యమని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల అనుబంధాన్ని మరింత బలపరిచిందని పాల్గొన్న వారు తెలిపారు.

# మూలరాంపూర్‌లో అయ్యప్ప పడిపూజ

**-స్వామివారికి పంచామృత అభిషేకాలు**

**-భజన సంకీర్తనలతో వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**

మండలం లోనీ మూలరాంపుర్ గ్రామంలో అదివారం అయ్యప్పస్వామి పడిపుజ గంట స్వామి మహజన్ శ్రీకాంత్, మహజన్ నరేందర్ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. బైసా అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థపకులు ప్రధాన అర్చకులు మంత్రి సాయినాథ్ గురుస్వామి కరకమములచే గణపతి, సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు, అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు ఆలపించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 మెట్లలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కర్పూరంతో పదునెట్టాంబడి వెలిగించారు. అర్చకులు సాయినాథ్ గురుస్వామి హారతి నృత్యం భక్తులను అలరించింది. అనతరం గురుస్వాములకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి ఆలయ కార్యనిర్వహహణ అధ్యక్షుడు గంగుల వివేక్, ఆలయ కమిటి అధ్యక్షుడు దోమ్మటి ప్రవిణ్, గురుస్వాములు ఎలిగేటీ రమేష్, అయ్యప్ప స్వామి అలయకమిటి ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, చింత లవకుమార్, బండారి మారుతి, నల్లపు బుచ్చన్న, నల్లపు రవి, హరిహర ఈవెంట్స్ నరేష్ గురు స్వామి, మహజన్ వెంకటేశ్, మహజన్ జిథేందర్,





గోపు శేఖర్, పుప్పాల శంకర్, సర్పంచ్ కానుగంటీ లాస్య, నాయకులు కానుగంటీ శేఖర్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సూచన

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయిపల్లి గ్రామ సర్పంచ్‌గా గల రాజేశం ఎన్నికైన నేపథ్యంలో ఆదివారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్‌ను బూరుగుపల్లి క్యాంపు కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని



సూచించారు. అనంతరం సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, టీఆర్ఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 30 ఏళ్లకు కలిసిన టెన్త్ బ్యాచ్

**-స్కూల్ జ్ఞాపకాలను నెమరు వేసుకున్న ఫ్రెండ్స్**

**-సెంటర్ ఆఫ్ అట్రాక్షనుగా నిలిచిన సర్పంచ్ తొగరు శ్రీనివాస్**

**-ప్రజాసేవలో తరించాలని మిత్రుల సన్మానం**

**జూలపల్లి,ప్రభాతవార్త:**



సరిగ్గా 30 ఏళ్ల తర్వాత జూలపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో 1994 !!95 వ సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన టెన్త్ బ్యాచ్ ఆదివారం జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలిశారు.స్కూల్ జ్ఞాపకాలను నెమరు వేసుకున్న ఫ్రెండ్స్ ఆడి పాడారు.బావోద్వేగానికి లోనై ఆప్యాయంగా పలకరించుకున్నారు.నాటి స్నేహితుడు తొగరు శ్రీనివాస్ పెద్దాపూర్ సర్పంచ్ గా ఎన్నిక కావడం పట్ల ఈ కార్యక్రమంలో మిత్రులందరూ కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో సెంటర్ ఆఫ్ అట్రాక్షనుగా నిలిచిన సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ప్రజాసేవలో తరించి ప్రజల ఆలోచనలకు అనుగు ణంగా ప్రజాపాలన అందించాలని కోరారు .మిత్రుల కలయిక మరపురాని సన్నివేశమని, మధుర అనుభూతి అని పలువురు ఈ సందర్భంగా తమలోని భావాలను మిత్రులతో కలిసి పంచుకోవడం కొస మెరుపు.ఈ కార్యక్రమంలో భాస్కర స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు నాడెం మల్లారెడ్డి,కొండపల్లి సతీష్ కార్పొరేటర్ కరీంనగర్,పసునూటి శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య గౌడ్, కోడూరు శ్రీనివాస్ ,పవన్,అలేఖ్య, విమల,రాజేశ్వరి,జమున తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్

**ప్రభాతవార్త కొనరావుపేట:**

కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ స్టేట్ మీట్లో కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన గొట్టే రామచంద్రం ఈవెంట్లో రాజన్న సిరిసిల్ల జిల్లా తరఫున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ రాజన్న సిరిసిల్ల జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శేఖర్ జిల్లా క్రీడాకారులు ప్రజాప్రతినిధులు



గ్రామస్తులు గోల్డ్ మెడల్ సాధించిన రామచంద్రం ను అభినందించారు.

# జగిత్యాల వార్త

## స్వాతంత్ర సంగ్రామంలో కాంగ్రెస్ కీలక భూమిక పోషించింది

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్**

**రాయికల్ ప్రభాతవార్త:**

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కాంగ్రెస్ కీలక భూమిక పోషించిందని, దేశ నిర్మాణంలో దారిచూపిన పార్టీగా నిలిచిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని 1885 డిసెంబర్ 28న బాంబే (ఇప్పటి ముంబై)లో 72 మంది ప్రతినిధులు సమావేశం అయ్యి స్థాపించారన్నారు.ఇదే సమయంలో కాంగ్రెస్ ను ఆధునిక జాతీయవాద ఉద్యమంగా భావించారని భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేద వర్గాలకు పథకాలు నేరుగా అందాయని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్,రైతుబంధు,పెన్షన్ వంటి పథకాలు కొనసాగిస్తూ నిరుపేదల పక్షాన పోరాడుతుందన్నారు.ఉద్దేశపూర్వకంగా కొన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య,షాకీర్,మున్నా,పొన్నం శ్రీకాంత్,రాకేష్ నాయక్,మోభిన్,గోపాల్,మోబిన్,దాసరి గంగాధర్, తలారి రాజేష్,బాపురపు రాజీవ్,బత్తిని నాగరాజ్,కటుకం సాయి,మరంపెల్లి రాంకీ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లుల బోనాల పండుగ

**బుగ్గారం ప్రభాతవార్త;**





బుగ్గారం మండల కేంద్రంలో ఆదివారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల పండుగలో భాగంగా స్థానిక ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ అమ్మ వార్లకు గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లులకు డప్పు చప్పుళ్ళు, దుబ్బులోల్ల ఆటపాటలతో ప్రతి ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని అంగరంగ వైభవంగా అమ్మవార్లకు లకు మొక్కు లు చెల్లించుకున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు**

**వేములవాడ సిరిసిల్ల ప్రధాన రహదారిపై డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు**

**వేములవాడ అర్బన్ ప్రభాతవార్త:**వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం వద్ద ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు



ఆధ్వర్యంలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్ ద్వారా గుర్తించి చలాన్లు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనాదారులను హెచ్చరించారు. ఇటీవల సిరిసిల్ల వేములవాడ ప్రధాన రహదారిపై పెరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

మానకొండూర్, (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి



మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, ఎండి.ఇర్ఫాన్, కొండ్ర సురేష్, ముక్కెర సతీష్ కన్నక రాజేశం, ఎండి తాజుద్దీన్, కుంభం చిరంజీవి, బందేల మహేందర్, మాతంగి సహదేవ్, రామగిరి సంతోష్, ఆరెల్లి సాయి ,ఎండి అజారుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బత్తుల రాకేష్ రెండోసారి నియామకం అయ్యారు.

తిమ్మాపూర్, (ప్రభాత వార్త :

తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గ నియామకం ఆదివారం శ్రీ తాపాల లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఎన్నికల అధికారులు ముస్కు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ద్వితీయ సంవత్సరం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితోపాటు



ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల నియామకమయ్యారు. అధ్యక్షునిగా సాక్షి దినపత్రిక విలేకరి బత్తుల రాకేష్ పోటీలో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా నమస్తే తెలంగాణ రిపోర్టర్ వేల్పుల రాజు యాదవ్, ఉపాధ్యక్షులుగా ఎండీ రహీమ్(బిగ్ టీవీ), నాగెల్లి అంజనేయులు (మైత్రీ ఛానల్, హెచ్ఎం టీవీ), కోశాధికారిగా నమస్తే తెలంగాణ రూరల్ రిపోర్టర్ భూమాడి శ్రీధర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా తూముల శ్రీనివాస్, గోనె విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులుగా జాప నాగరాజు, మర్రి రవి కుమార్, బొమ్మాడి విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఎన్నికల అధికారులు అనిల్ కుమార్, లక్ష్మారెడ్డితోపాటు సభ్యులు అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ పాలకవర్గం, సభ్యుల సహకారంతో సమస్యల పరిష్కారంకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండలం లోని అన్నీ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు.

## తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత

తిమ్మాపూర్, (ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సర్పంచ్ల ఫోరం తెలపడం



జరిగింది. తిమ్మాపూర్, ప్రభాత వార్త: గౌరవ అధ్యక్షులుగా తాట్ల తిరుపతి, గౌరవ సలహాదారులు సురం స్వప్న మహేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ఉపాధ్యక్షులుగా: మామిడి మమతా సతీష్ ఉపాధ్యక్షులుగా: కనకం లక్ష్మి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి ఆవుదుర్తి రామకిషన్, కోశాధికారిగా గోదరి శోభారాణి రవి,కార్యదర్శులుగా పిస్క సౌజన్య కృష్ణ కిషోర్,దుర్గం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు,పర్లపల్లి సర్పంచ్ సురం స్వప్న మహేందర్ రెడ్డి, రామక్రిష్ణ కాలనీ సర్పంచ్ గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఓసి ల సింహగర్జనను విజయవంతం చేయాలి

హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త:

జనవరి 11వ తేదీన హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగే ఓసిల సింహ గర్జన మహాసభను విజయవంతం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో సింహ గర్జన సభ విజయవంతానికి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సభలో వలువురు రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఓసీల హక్కుల కోసం ఓసిలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. హన్మకొండ లో జరిగే సింహ గర్జన సభకు భారీగా తరలివచ్చి ఓసీల చైతన్యాన్ని ప్రభుత్వానికి తెలుపాలన్నారు. ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ స్వబ్బ కోసం కొన్ని దుష్ట శక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలు, పన్నుతున్న కుట్రలను సాగనివ్వబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ రాష్ట్ర నాయకులు చందుపట్ల నర్సింహా రెడ్డి, గూడూరి స్వామి రెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి, తాటిపల్లి రాజన్న, కంకనాల సరోజన, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, గందె శ్రీనివాస్, పోల్సాని రామారావు, ముచ్చ సమ్మిరెడ్డి, రాం రెడ్డి, మూగల రాజిరెడ్డి, క్యాస ఉపేందర్, పోరెడ్డి కిషన్ రెడ్డి, గోలి సరోజన, గూడూరి స్వామి రెడ్డి, ఏనుగు మహిపాల్ రెడ్డి, కొన్నె సమ్మిరెడ్డి, ఉమ్మెంతల శ్యాం సుందర్ రెడ్డి, సారబుడ్ల రాజి రెడ్డి, ఈదులకంటి దేవేందర్ రెడ్డి, దోమకుంట్ల దేవేందర్ రెడ్డి, గూడూరి చైతన్య రెడ్డి, గూడూరి మల్లారెడ్డి, బోయినపల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడాకారులకు క్రికెట్ కిట్లు , టీ షర్టుల పంపిణీ..

మానకొండూరు , (ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన డాక్టర్. బిఆర్ అంబేద్కర్ యూత్ క్లబ్ క్రీడాకారులకు గ్రామానికి చెందిన కోరు కంటి మధుసూదన్ రావు ( ఎన్ఆర్ఐ) క్రికెట్ కిట్లు, వాలీబాల్, క్యారం బోర్డ్, టీ షర్ట్ లను ఆదివారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ .. గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడాలపై దృష్టి సారించాలని కోరారు. క్రీడాలతో మానసిక ఉల్లాసంతో పాటు, ఆరోగ్యంగా జీవిస్తామని తెలిపారు. యువకుడిగా ఉన్నప్పుడు నేను కూడా క్రికెట్ క్రీడాలో రాణిస్తూ , రంజిత్ ట్రోఫీలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. గ్రామ యువత క్రీడలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహంగా తమ వంతు సహాయం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తను అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు యువతకు క్రీడా పరికరాలను అందజేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి క్రీడా పరికలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## అథ్లెటిక్స్ లో అదుర్స్..

### మూడు విభాగాల్లో మూడు బంగారు పథకాలు..

### పోటీలో సత్తా చాటిన వెల్ది గ్రామవాసి

మానకొండూర్, (ప్రభాతవార్త:

60 యేళ్ల వయసులో 20 యేళ్ల యువకుడిగా పోటీలలో పాల్గొని



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో పది కిలోమీటర్లు, ఐదు కిలోమీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెం పోటీలలో మూడు విభాగాలలో మూడు బంగారు పథకాలను సాధించాడు. వివరాలకు వెళితే.. కరీంనగర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ మాస్టర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 27 ,28 తేదీలలో 60 ఏళ్ల వయసు విభాగంలో. 10 కిలోమీటర్, ఐదు కిలోమీటర్, 1500 మీటర్స్ పరుగు పందెంలో వప్పు నారాయణ పాల్గొని మూడు విభాగంలో ప్రథమ స్థానం సాధించి మూడు గోల్డ్ మెడల్స్ ను సాధించారు. 60 ఏళ్ల వయసులో నవ యువకుడిలా వప్పు నారాయణ పోటీలో పాల్గొని మూడు బంగారు పతకాలను సాధించడం పట్ల కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అసోసియేషన్ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. మానకొండూరు మండలం వెల్ది గ్రామానికి చెందిన వప్పు నారాయణ ఉద్యోగరీత్యా లక్షెట్ పేట్ జిల్లాలో నివసిస్తున్నాడు. మూడు విభాగాలలో మూడు బంగారు పతకాలు సాధించిన వప్పు నారాయణను గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు నూతన ప్రజా ప్రతినిధులకు సన్మానం

హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త:

ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో హుజురాబాద్ మండలంలో విజయం సాధించిన బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజా ప్రతినిధులకు సన్మానం చేస్తున్నట్లు ప్రజాస్వామ్య బిసి ఉద్యమ వేదిక హుజురాబాద్ కన్వీనర్ సాదుల రవీందర్ బాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండలంలోని 20 గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బహుజనులు 15 మంది విజయం సాధించారని, వారిలో సర్పంచులు, ఉప సర్పంచులకు ఈనెల 29వ తేది సోమవారం హుజురాబాద్ క్లబ్ లో సన్మానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సన్మాన సభకు బహుజనులంతా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిసి ఉద్యమ నాయకులు భీమోజు సదానందం, పులి జగన్నాథం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, మాజీ ఎంపిపి అనగొని వెంకటరాజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్బావ దినోత్సవం..

### ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్ పార్టీ ఒక మైలురాలు..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయి అని, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అత్యంత కీలకమైందని హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్, మొలుగూరి సదయ్య, సుంకరి రమేష్‌లు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట, ఇల్లందకుంట మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం నుండి ఇప్పటి వరకు దేశాన్ని ముందుకు నడిపించిన అనేక చారిత్రాత్మక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే జరిగాయన్నారు. భారత రాజ్యాంగం, సార్వత్రిక ఓటు హక్కు, సెక్యూలరిజం, ఫెడరలిజం వంటి ప్రజాస్వామ్య మూల స్థంబాలను బలపర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దక్కుతుందన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, విద్యార్థుల కోసం ఎన్నో చట్టాలు, భూ సంస్కరణలు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందన్నారు. కూలీలకు ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత చట్టం, విద్య హక్కు చట్టం వంటి ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్న నేటి సమాజంలో కాంగ్రెస్ ఆలచన విధానం ఇప్పటికే ప్రాసంగికమే అని వారు అభిప్రాయం వ్యక్తం చేసారు. దేశ ఐక్యత సామాజిక న్యాయం, ప్రజస్వామ్య విలువలను కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ ఎంతైన అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధీ హామీ పథకం నుండి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్మాగాంధీ పేరును తొలగించి ఒక దుశ్చర్యకు ప్పాడుతుందని, మహనీయులను అవమానించిన కారణంగా





ఇల్లందకుంట మండల కేంద్రంలో కరీంనగర్ డిసిసి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దేశ గౌరవాన్ని పూర్తిగా దెబ్బతీసేలా చేస్తుందన్నారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎ నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశ గ్రామీణ కార్మికులకు గౌరవం, ఉపాధి, న్యాయమైన సకాలంలో పరిహారం పొందే హక్కును పొందేందుకు కాంగ్రెస్‌పార్టీ సమిష్టిగా పోరాడుతామని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వ రాజ్యంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను మానకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం సత్యనారయణరెడ్డి, పొనగంటి మల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, పూదరి రేణుక శివకుమార్, సర్పంచులు కొరకండ్ల శ్రీనివాస్, ముష్కె కుమర్, ఉప సర్పంచ్ ఆరెల్లి రమేష్, నాయకులు పెద్ద శివకుమార్, కారింగుల రాజేందర్, బొమ్మ శ్రీనివాస్, మీసా రాజయ్య, మర్రి వీరారెడ్డి, బైరెడ్డి కొండాల్‌రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, అజ్గర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల సేవాదళ్ అధ్యక్షులు శనిగరం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ



రాణి మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చి, అన్ని రంగాలలో దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించిన కాంగ్రెస్ పార్టీని ఈరోజు తులనాడాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం త్వరలో పాడుతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బిఆర్ఎస్ కబంధ హస్తాల నుండి విడిపించి, అధికారాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అహంకారంతో కేటీఆర్ అన్ పార్లమెంటరీ మాటలు మాట్లాడుతున్న విధానాన్ని ఖండిస్తూ, తెలంగాణకు పెద్దన్నగా వర్ధిల్లుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఇకపై అసభ్యంగా కించపరచినట్లు మాట్లాడిన తెలంగాణ మహిళా లోకం తిరగబడి తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, బొల్లం రాజిరెడ్డి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, పోడేటి బిక్షపతి, కమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, చెరుపల్లి రామచంద్రం, జనగాని శివకృష్ణ, దూడ శ్రీకాంత్, కొండ రమేష్, కొండ తిరుపతి, పెరుమాండ్ల పరుశరాములు, చందుపట్ల నరసింహా రెడ్డి, వైనాల సాంబయ్య, వంటకాల రాజిరెడ్డి, గంధసిరి బిక్షపతి, పుల్ల శోభన్, ఆడెపు శ్రీకాంత్, పుల్ల ఐలయ్య, గంధసిరి అనిల్, నిగ్గుల లింగయ్య, వంగోజు రజిత, కిన్నెర కృష్ణమూర్తి యాకోబు భాష, మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో అభివృద్ధి పనుల ప్రారంభం...

### -- సొంత ఖర్చులతో బోర్లు వేయించిన సర్పంచ్ వనజ - కళాధర్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో అభివృద్ధి పనులను సర్పంచ్ వనజ కళాధర్ ఆదివారం ప్రారంభించారు. గ్రామంలో నీటి కొరత ఉన్న 1వ వార్డు, 4వ వార్డులలో, మసీద్ గడ్డ వద్ద సర్పంచ్ వనజ – కళాధర్ సొంత



ఖర్చులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీలను నెరవేస్తానన్న మాట ప్రకారం తమ సొంత ఖర్చులతో ఈ బోర్లు వేయించడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర ఎప్పటికీ ఉంటుందని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు తాను అందుబాటులో ఉంటానని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు పిల్లల రాజు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అచ్చే మురళి, జక్కు శ్రీనివాస్, అంకతి రాజ్ కుమార్, బండి అ ఖిల్, రంగు రమేష్, బయగాని రంజిత్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ వనజ కళాధర్ సొంత ఖర్చులతో బోర్లు వేయించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేసి, ఈ సందర్భంగా వారిని కాలనీవాసులు శాలువాలతో సత్కరించారు.





## గూడూరుకి చెందిన అజయ్ నటించిన ""“ నీలకంఠ ” చిత్రం జనవరి 2న విడుదల

### -- పోస్టర్ విడుదల చేసిన సర్పంచ్ వనజ - కళాధర్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన సన్నపు అజయ్ నటించిన “ నీలకంఠ ” చిత్రం జనవరి 2న విడుదల కానున్నది. ఇది అజయ్ నాలుగవ చిత్రం. ఈ చిత్రంలో అజయ్ హీరోకి ఫ్రెండ్‌గా పాత్ర పోషించాడు. ఈ చిత్రం పోస్టర్‌ను గూడూరు గ్రామ సర్పంచ్ వనజ కళాధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో మూవీ ప్రమోషన్‌లో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. అజయ్ మొదటి చిత్రం తీరం, రెండవ చిత్రం కర్ణ, మూడవ చిత్రం పారిజాత పర్వం, నాలుగవ చిత్రం నీలకంఠ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నాలుగు చిత్రాలలో నటించిన అజయ్ తనదైన సినిమా శైలిలోనే గొప్ప నటుడిగా ముద్ర వేశాడు. కాగా కబడ్డీ పోటీలలో విజేతలకు సర్పంచ్ వనజ - కళాధర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ జనవరి 2న విడుదల అయ్యే నీలకంఠ సినిమా పరకాలలోని థియేటర్‌లో గూడూరు గ్రామ ప్రజలకు ఉచితంగా వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున గూడూరు గ్రామస్తులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిత్రాన్ని వీక్షించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు, గ్రామ ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నామినేటెడ్ వలన రైతులకు సహకారం అంతంత మాత్రమే

### -- ప్రభుత్వం పునరాలోచించాలి

*వీణవంక, ప్రభాత వార్త:*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పాలక వర్గాలు వస్తే రైతులకు సహకారం రైతులకు సహకారం అంతంత మాత్రమే అందుతుందని, దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని బొంతుపల్లి సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉప సర్పంచులు చదువు జితేందర్ రెడ్డి, నరహరి మల్లా రెడ్డి లు అన్నారు. మార్కెట్ కమిటీ వలె వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ చేస్తే రైతులకు సహకారం అందదని, జవాబుదారి తనముండదని వారు విమర్శించారు. ఈ ఎన్నికలు పార్టీ రహిత గుర్తులతో జరిగే విషయం విధితమే అన్నారు. పాలక వర్గాలు నామినేటెడ్ చేయడం వలన సహకార సంఘాలలో తప్పులు, అక్రమాలు జరిగితే బయటకు చెప్పే వారు ఉండరని, అందులో అధికార పార్టీ వారే ఉండడం వలన పనిచేసే ఉద్యోగులు సతమతవుతారని అన్నారు. సంఘ సభ్యులచే డైరెక్టర్లను ఎన్నుకోబడితే వారికి నచ్చిన వారిని ఎన్నుకొంటారని, దీని ద్వారా రైతులకు ప్రయోజనం జరుగుతుందని, అందువల్ల ప్రభుత్వం పునరాలోచన చేయాలని సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి లు కోరారు.



# చదువుల తల్లి సావిత్రీ బాయిపూలే అని తెలుసుకోవాలి

**-మూల సూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన**

**-అట్టడుగు వర్గాలకు మహనీయుల చరిత్ర చాటి చెప్పాలి**

**-సమసమాజ స్థాపన ఉపన్యాసాలకే పరిమితం అవుతోంది**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపెరిగిపోయి కంప్యూటర్, మొబైల్‌ఫోన్‌లలో ముందుకు సాగుతున్న క్రమంలో మూలసూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. హైదరాబాద్ గాంధీ నగర్‌లోని సిఎస్‌బి ఐఏఎస్ అకాడమీలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర నేటి సమాజానికి అన్వయింపు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 500మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నలుమూలల నుంచి డిగ్రీ కళాశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు రావడం ఆనందంగా ఉందని, మీ మేధస్సును పరీక్షించుకోవడానికి ఇదో పరీక్ష అని ఆయన అన్నారు. కంప్యూటర్‌లు, మొబైల్ ఫోన్‌లలో అనేక విషయాలు వింటుంటారని, చూస్తుంటారని, కానీ ఇంకా అనేక విషయాలను తెలుసుకోవచ్చన్నారు. తాను ఎమ్మెల్యేస్థాయి ఎదిగినా భూమిని విడిచి సాగు చేసినట్లుగా తన ప్రయాణం కొనసాగుతుందని, తన ప్రయాణంలా మీ ప్రయాణం ఉండకూదనే ఆలోచనతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. మహనీయులు ఎవరు వారి చరిత్ర ఏంటనే విషయాలు ఇంకా అనేక మందికి తెలియదని, కులాలు, మతాలు పెరిగిపోతున్న క్రమంలో అలాంటి వాటిని నిర్మూలించాలనే ఆలోచనతో చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లోని ఓ మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గం నుంచి ఇక్కడకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే సమసమాజం ఏర్పడాలని అనేక మంది గొప్పగా ఉపన్యాసాలు ఇస్తుంటారని, కానీ ఆచరణలో మాత్రం జరుగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనకు నిజమైన చదువుల తల్లి సావిత్రీబాయి పూలే అని ఆమె చరిత్ర ఈ సమాజానికి తెలియజేయాలనే ఆలోచనతో డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది గొప్పగా పోటీలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామని, లక్ష బహుమతి ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. నిస్వార్థంగా ఎలాంటి బంధుప్రీతి లేకుండా పరీక్షా ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. తాను తన తల్లిని చూడలేదని, చిన్నతనంలోనే కోల్పోయానని, మీ తల్లి అంబలి, గంజి పోసేదని చుట్టుపక్కల వాళ్లు గొప్పగా చెప్పే వాళ్లని ఆమె సేవకు ప్రతిరూపంగా ఇలాంటి కార్యక్రమాలను తన తల్లిపేరును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహనీయులు జ్యోతిరావుపూలే, సావిత్రీబాయిపూలే చరిత్రను అట్టడుగువర్గాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని వాళ్లే మన వెలుగులు, మన జీవితమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగరేణి భవన్‌లో ఐఎన్టీయుసి సమావేశం

**అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

గోదావరిఖని ప్రభాత వార్త;




సింగరేణి భవన్‌లో ఐఎన్టీయుసి యూనియన్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్యగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) తీవ్రంగా ఖండించింది. ఐఎన్టీయుసి సమావేశం కోసం సింగరేణి భవన్‌ను అనుమతించిన అధికారులపై యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 135 ఏండ్ల సింగరేణి చరిత్రలో ఏ యూనియన్ కూడా సింగరేణి భవన్‌లో సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ అండతో ఐఎన్టీయుసి నేతలు సింగరేణి భవన్‌ను అక్రమంగా వినియోగించడం సంస్థకు, కార్మికులకు తీరని అవమానమని విమర్శించారు. కార్మికుల సమస్యల పేరిట నిర్వహించిన ఐఎన్టీయుసి సమావేశంలో సి అండ్ ఎండి కుర్చీలో జనక్ ప్రసాద్ కూర్చొని సమీక్ష చేయడం అధికార అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కార్మిక వర్గం కన్నెర్ర చేస్తోందని, సింగరేణి యాజమాన్యం, సి అండ్ ఎండి ప్రతిష్ఠను దిగజార్చేలా వ్యవహరించారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, డిసెంబర్ 26న సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డైరెక్టర్ (ఫైనాన్స్)తో చర్చలు జరిగాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు క్వార్టర్ ఖాళీతో సంబంధం లేకుండా 34 శాతం లాభాల్లో వాటా, దీపావళి బోనస్ చెల్లింపుకు అంగీకరించారని, మైనింగ్ స్టాఫ్‌కు అన్‌ఫిట్ అయిన వారికి సూటబుల్ ఉద్యోగాలు కల్పించేందుకు సన్నద్ధత వ్యక్తం చేశారని వెల్లడించారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల విధులకు హాజరైన సింగరేణి ఉద్యోగులకు ఓడీ ఇవ్వడానికీ యాజమాన్యం ఒప్పుకుందని తెలిపారు. మిగిలిన కార్మిక సమస్యలపై జనవరిలో జరిగే స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా 2026 నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలను ఏఐటియుసి కార్మిక వర్గానికి తెలియజేసింది. ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఉపాధ్యక్షులు మాదన మహేష్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ.గౌస్, నాయకులు బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, బలుసు రవి, చెప్యాల భాస్కర్, నాయిని శంకర్, గుర్రం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ నిర్వీర్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం

**-సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్**

**ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణి**

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



గత బిఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ సింగరేణి సంస్థ నిర్వీర్యానికి శ్రీకారం చుట్టిందని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణి అన్నారు. కాలనీలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మణుగూర్ ఏరియా పీకే ఓసీపీ 2 డీప్ సైడ్ (ఎక్స్ టెన్షన్) బొగ్గు బ్లాక్ విషయంలో సింగరేణిని పక్కన పెట్టి జెన్‌కోను ముందు పెట్టి ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం సింగరేణి మనుగడపైనే జరిగిన ప్రత్యక్ష దాడిగా బిఎంఎస్ పక్షాన అభివర్ణించారు. సింగరేణి మనుగడపై రాష్ట్ర ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతుందని ఆరోపించారు. జెన్‌కో పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. మణుగూరు పీకే ఓసి ఎక్స్ టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను నాశనం చేసే ఏ ప్రయత్నాన్నైనా బిఎంఎస్ సహించదని, అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

పెద్దపల్లి వార్త

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ కంపెల్లి సతీష్ కుమార్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని నీరు కుల్లా గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర గ్రామ సర్పంచిగా కంపెల్లి సతీష్ కుమార్ , వార్డు సభ్యులు ముత్యం జ్యోశీల, దుగ్యల భూం రావు లు గెలుపొందగా ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్లా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ సర్పంచ్‌కు సుందరం ఫౌండేషన్ సభ్యుల సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావును కమాన్‌పూర్ మండలానికి చెందిన సుందరం ఫౌండేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి పటేల్, ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, కుక్క వరప్రసాద్ పాల్గొన్నారు.

# వలస కార్మికులకు దుప్పట్లు పంపిణీ

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీకాలనీలో వలస కార్మికులకు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు చిలువేరు స్వామి తమ సొంత ఖర్చులతో ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో వలస కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగళ రాములు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి ప్రజా ప్రతినిధులకు ఫ్రెండ్స్ క్లబ్ సన్మానం..



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యులు ఎగుమామిడి సరిత విజేందర్ రెడ్డి,అల్లగట్ల స్రవంతి ప్రవీణులకు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం ఫ్రెండ్స్ క్లబ్ కు గర్వకారణం అని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం మాట్లాడుతూ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యుల సహకారంతో సర్పంచ్ గా ఎన్నికవ్వడం జరిగిందన్నారు.క్లబ్ అధ్యక్షునిగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం వల్ల గ్రామ ప్రజలు గుర్తించి సర్పంచిగా ఎన్నుకున్నారు అని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధికి ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు రంగు అంజయ్య,ప్రధాన కార్యదర్శి సామల గణేష్,సహాయ కార్యదర్శి ముక్క శ్రీనివాస్,సాంస్కృతిక కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి జూకంటి శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్ పూర్మనీ రాంలింగారెడ్డి, ఫ్యాక్స్ మాజీ చైర్మన్ బండి దేవదాస్,క్లబ్ మాజీ అధ్యక్షులు ఎడమల హనుమంత రెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొత్తపల్లి శ్రీనివాస్ ఎన్నిక



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొత్తపల్లి శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. సిరిసిల్లకు చెందిన కొత్తపల్లి శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాదులో జరిగిన ఎన్నికల్లో కొత్తపల్లి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో కొత్తపల్లి శ్రీనివాస్ 26 ఓట్లతో ఘనవిజయం సాధించారు. మొత్తం రాష్ట్రంలో 80 ఓ ట్లు ఉండగా అధ్యక్ష స్థానానికి పోటీచేసిన కొత్తపెల్లి శ్రీనివాస్ కు 53 ఓట్లు తన సమీప ప్రత్యర్థి వరంగల్ కు చెందిన ఆర్ శ్రీనివాస్ కు 27 ఓట్లు వచ్చాయి. అలాగే ప్రధాన కార్యదర్శి మెదక్ జిల్లాకు చెందిన రాజుకు 54 నాగర్ కర్నూల్ కు చెందిన సాయిబాబాకు 26 ఓట్లు రాగా 28 ఓట్లతో రాజు గెలుపొందాడు. కోశాధికారికి జరిగిన ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాకు చెందిన కృష్ణ కుమార్ కు, 60 మేడ్చల్ జిల్లాకు చెందిన వేణుగోపాల శర్మకు 20 ఓట్లు వచ్చాయి. 40 ఓట్లతో కృష్ణకుమార్ విజయం సాధించాడు. ఎన్నికల్లో విజయం సాధించిన కొత్తపల్లి శ్రీనివాస్,రాజు, కృష్ణ కుమార్ లకు సిరిసిల్ల మెడికల్ ప్రతినిధులు చేపూరు బుచ్చయ్య, చేపూరి రాజేశం, కనక రాజేశం, అల్లాడి శ్రీనివాస్, అల్లాడి గోపాలు, బింగి రాంబాబు, గోస్కె స్కే అనిల్, గుండా సురేష్, దేవదాస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కట్కామ్ సత్తయ్య, చిలువేరు మారుతి, రాజూరి వంశీ, కటకం శ్రీనివాస్, గట్టు శ్రీనివాసు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల నిరసన



**చొప్పదండి ప్రభాతవార్త,**

జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి కొత్త పథకాన్ని తెస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో మండల కేంద్రములోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి బీజేపీ చేస్తున్న కుట్రలను పన్నుతుందని అన్నారు ఈకార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం పెరుమాండ్ల గంగయ్య గౌడ్ కొట్టే అశోక్ కర్రె శ్రీనివాస్ ముద్దాసాని రంగన్న మునిగాల సుధాకర్ ముని గాల చందు గుర్రం రమేష్ గౌడ్ సంబోజీ సునీల్ కడారి శంకర్ కొట్టే చందు,మండల నాయకులు నూతన సర్పంచులు ఉప సర్పంచ్ లు మార్కెట్ డైరెక్టర్స్ గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా నాయకురాలు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ గా గెలిచినా మిత్రున్ని సన్మానం చేసిన స్నేహితులు



**గంగాధర,ప్రభాత వార్త :**

మండలం లోని ఆచంపెల్లి గ్రామానికి చెందిన అరె తేజ శ్రీ రాజశేఖర్ సర్పంచ్ ఎన్నికల్లో మంచి మెజారిటీ తో ఘన విజయం సాధించాడు ఈ సందర్బంగా 200203 టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహితులు సర్పంచ్ గా గెలిచినా అరె తేజ శ్రీ రాజశేఖర్ ను శాలువా తో సత్కారించి పూలమొక్క అందజేశారు ముందు ముందు ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ మరెన్నో పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీరిమల్ల వెంకటేష్, అనిల్,రాజు,రాజేందర్,రాము,తిరుపతి,దేవేందర్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే



**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామానికి చెందిన వాడు సభ్యులు కట్కూరి కరుణాకర్ తండ్రి లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ,10 వేల ఆర్థిక సాయం అందించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ లో చేరిన వార్డు సభ్యులు



**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం మ్యా న్డ పల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బెక్కం రాజా గంగయ్య, చిర్ర మనోహర్ లు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మల్యాల పర్యటన సందర్భంగా బి ఆర్ ఎస్ కు చెందిన వీరిద్దరూ మేడం పల్లికి చెందిన మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడైన దిండు ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీలోకి ఆహ్వానించారు , కార్యక్రమంలో తిరుపతి, ఆంజనేయులు, నారాయణ ,సురేష్, రమేష్, కిషన్ పాల్గొన్నారు

## ఔషధాలపై మెడిప్లస్ అందిస్తున్న డిస్కౌంట్ లను వినియోగించుకోవాలి

**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల మండల కేంద్రంలో అంగడి బజార్ సమీపంలో నూతనంగా ఏర్పాటైన మెడిప్లస్ ఫ్రాంచైజ్డ్ షాప్ ను ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మెడిప్ల స్ వినియోగదారులకు అన్ని రకాల ఔషధాలతోపాటు, అత్యధికంగా డిస్కౌంట్ అందించడం వల్ల ప్రజలకు అధిక లాభం జరుగుతుందని, మండల కేంద్రంలో ఈ సేవలను మెడిప్లస్ అందించడం వినియోగదారులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, మండల ప్రజలకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేసిన మెడిప్లస్ నిర్వాహకులు నోముల విజయ్ రెడ్డి , రుచిత, నోముల శేఖర్ రెడ్డి రమ్య లను అభినందించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, మల్యాల సర్పంచి బొట్ల జయప్రసాద్, మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, ఉప సర్పంచ్ కటకం వినయ్, మెట్పల్లి ఎంపీడీవో ఎల్లాల మహేశ్వర్ రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకుఅశ్విని ఎంపిక

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి ఎం అశ్విత తెలంగాణ గణిత శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ప్రతిభ పాటవపోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గురుకుల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి తెలిపారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీలలో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని జనవరి 4న రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో నిర్వహించే పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎం అశ్వతను గణితశాస్త్ర గురుకుల ఉపాధ్యాయులు కే రజిత టి స్వప్న లను ప్రిన్సిపల్ స్వాతి ప్రత్యేకంగా అభినందించారు గురుకులంలో విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో బీసీ సర్పంచ్‌లకు సన్మానం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్లా జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీసీ సర్పంచులకు వేములవాడ మున్నూరు కాపు సంఘ భవనంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంగం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 260 సర్పంచులకు గాను 120 మంది బీసీ సర్పంచులు గెలువడం అందులో బీసీలకు 56 స్థానాలు రిజర్వ్ చేస్తే,జనరల్ స్థానాల్లో 64 మంది సర్పంచులు గెలుపొందడం బీసీల్లో వచ్చిన ఐక్యత,రాజకీయ చైతన్యమేనని అన్నారు.రాష్ట్రంలో 12,733 సర్పంచ్ స్థానాలకు గాను 2,275 బీసీలకు రిజర్వ్ చేయగా,జనరల్ స్థానాల్లో 2,738 స్థానాలను గెలుచుకుని,మొత్తం 5,013 స్థానాల్లో విజయం సాధించడం రాష్ట్ర బీసీ వర్గాలకే గర్వకారణమని అన్నారు.జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ,బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై ,బీసీల ఐక్యతకై,బీసీలు సంఘటితంగా ఉండి బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా,విద్య, ఉద్యోగ,ఉపాధి పరంగా పలు రిజర్వేషన్లలో,ప్రమోషన్లలో హక్కుల సాధనకై



పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పోరాటంలో ఆత్మహత్య చేసుకున్న ఈశ్వర చారి మృతికి సంతాపం ప్రకటించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గొప్ప దేవయ్య మారం కుమార్ కూరగాయల కొమరయ్య తీగల శేఖర్ గౌడ్ రంగు వెంకటేష్ మైలారం రాము తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీలో మహాత్మా గాంధీ పేరును తొలగిస్తే ఊరుకునేది లేదు

### - చందుర్తిలో గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ నాయకుల ఆందోళన

చందుర్తి ప్రభాతవార్త:



దేశ మాజీ ప్రధాని ప్రధానమంత్రి,డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఇందుకు నిరసనగా చందుర్తి మండల కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిరసన ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోట్టే ప్రభాకర్, గసికంటి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ లు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరును తొలగించే కుట్ర జరుగుతుందని దీనిని విరమించుకోవాలన్నారు, యు. పి ఏ ప్రభుత్వం డా.. మన్మోహన్ సింగ్ ప్రధానిగా, యు.పి.ఏ.చైర్ పర్సన్ సోనియా గాంధీ 2005 సం..లో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చి పేదల పొట్ట కొట్ట డానికి బి. జె. పి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు, చట్టంలో మహాత్మా గాంధీ పేరును తొలగించిన దానికి నిరసనగా చందుర్తి మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

### -అమరవీరుల స్తూపం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్ల పంపిణీ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జాతీయ జెండాని ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే తెలంగాణ కు విముక్తి కలిగిందని అన్నారు. అలాగే తెలంగాణ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు , సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, కనికారపు రాకేష్,పులి రాంబాబు, బింగి మహేష్,పాత సత్య లక్ష్మి, బొజ్జ భారతి, పుల్కం రాజు, కట్కూరి శ్రీనివాస్, అన్నారపు శ్రీనివాస్, ఇప్పపుల అజయ్, తోపాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు, 27వ తేదీన సిరిసిల్ల లో గీత నగర్ లో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 14 ఇయర్స్ బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీల్లో నర్సింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు విద్యార్థులు జ్యోష్ణ, శరణ్య, రిశివర్ధన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్, వ్యాయమ ఉపాధ్యాయులు అశోక్ లు తెలిపారు , ఈ పోటీలు ఈనెల 28,29 తేదిల్లో మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట లో జరుగ నున్నాయి, రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక పట్ల సర్పంచ్ మరాఠి మల్లిక్, ఉప సర్పంచ్ పూడూరి జీవనరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

వేములవాడ వార్త

# చందుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు, అనంతరం అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ 140 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని తుది ముట్టించడం ఏ పార్టీతో కాదన్నారు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల పేర్లు దేశంలో బిజెపి పార్టీ తొలగించడం సరికాదన్నారు, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో సోనియాగాంధీ ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చేందుకు బిజెపి పార్టీ కుట్ర పండుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నిన ఏం చేయరన్నారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో లాభం చేస్తున్నాయన్నారు, రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు ముస్కు ముకుంద రెడ్డి,న్యాత నవీన్ లడ్డు, గసికంటి ప్రభాకర్, నేతికుంట జలపతి,అవారి రమేష్, దారం చంద్రం, గోట్టే ప్రభాకర్, లచ్చిరెడ్డి, లింగంపల్లి బాబు, పసుల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో వాహనాల తనిఖీ

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలం వేములవాడ నుండి కోరుట్ల వెళ్లే ప్రధాన రహదారి రుద్రంగి ఎస్ఐ బి శ్రీనివాస్ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగామద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లునిర్వహించారు, కాగితాలు లేని వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్‌లేని వారికి జరిమానులు విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ బి శ్రీనివాస్ మాట్లాడుతూవాహనాలు నడిపేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగిఉండాలని మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పమన్నారు.

# ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్

చందుర్తి ప్రభాతవార్త:

చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్నారన్న సమాచారం మేరకు చందుర్తి మండలం లోని ఆశా కార్యకర్తలను ముందస్తుగా ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వేతనాలు పెంచాలని జిల్లా కేంద్రంలో ధర్నా చేపట్టిన అనంతరం చలో హైదరాబాద్ వెళ్లేందుకు ప్రణాళిక చేపడుతున్నారని సమాచారం మేరకు ముందస్తుగా అరెస్టు చేసి ఆదివారం సాయంత్రం సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు, ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం



మండల అధ్యక్షురాలు సిర్రం గాయత్రి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను ఎలాంటి సమాచారం లేకుండా ముందస్తుగా అరెస్టు చేయడం శో చనీయమన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం హరిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారుఅలాగే బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ప్రజాస్వామ్యం,లౌకికత్వం,సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలని పేదలు,రైతులు,కార్మికులు, మహిళలు,యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని అన్నారు నేటి పరిస్థితిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్తామని అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్యే మక్కన్ సింగ్ , ఎంపీ వంశీ కృష్ణ, మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే విజ్జన్న నాయకత్వంలో ఈ ప్రాంతం అభివృద్ధి



పథంలో ముందుకు సాగుతోంది అని తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి విజపాల్ రెడ్డి , అమ్ముల రజిత బిక్షపతి, ఓదెల దేవస్థానం ధర్మకర్త గంట రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్,వార్డ్ సభ్యులు బొమ్మ ఐలయ్య, కాసారపు చిన్న ఐలయ్య, గాజుల శివశంకర్, గుండేటి మహేందర్,తోట్ల నాగయ్య, కాసారపు నాగేంద్ర బాబు,గుండేటి కిష్టస్వామి, తుమ్మల సురేష్,మాకోటి రాజయ్య, గుండేటి కనుకయ్య,,మాకోటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఘనంగా భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:



భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముత్తారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్నేని బుచ్చం రావు, ముత్తారం గ్రామ వార్డు మెంబర్లు కుక్కల చంద్రమౌళి, మేదరి శేఖర్, మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, తాటిపాముల వకులరాణి శంకర్, రాపల్లి రామన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోల విజయ్, డాక్టర్ కేవీ చారి, గుడి కొండల్ రెడ్డి, బాలసాని రాజు, అనుము గోపి, నూనేటి కృష్ణ తదితరులున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు బలహీన వర్గాల కు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు భారతదేశం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉన్న హయాంలోని దేశం అనేక విధాలుగా అభివృద్ధి చెందిందని, అప్పటి పథకాలను నేటి వరకు అమలు చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, దణ్నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, పన్నాల రాములు, నామిని రాజిరెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, పల్లా సురేష్, అమీరిశెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ పూజలు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్‌లోని పోచమ్మ దేవాలయాల వద్ద సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు ఆదివారం పూజలు నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయి, రాంనగర్‌లోని బొడ్రాయి వద్ద పూజ నిర్వహించి, నూతన వస్త్రాలను అలంకరించారు. రత్నాపూర్ పోచమ్మ దేవాలయం వద్ద, సంజీవనగర్ పోచమ్మ దేవాలయం వద్ద, రాంనగర్‌లోని పోచమ్మ దేవాలయం వద్ద కుటుంబ సమేతంగా పూజలు చేశారు. గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. గ్రామ అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు.

## పెరిక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజు

ముత్తారం, ప్రభాతవార్త:



పెరిక సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్ల పల్లికి యువకుడు దొమ్మటి రాజు నియమి తులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య ఆయనను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పెరిక కులస్తులు ఎదురు కుంటున్న సమస్యల పరిష్కారానికి, కుల సంఘం అభివృద్ధికి జిల్లా కమిటీతో కలిసి పని చేయాలని సూచించారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కరుసు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర అధ్యక్షులు యర్రం శెట్టి ముత్తయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రే సురేందర్, జిల్లా అధ్యక్షులు గోవిందుల ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లం తిరుపతిలకు దొమ్మటి రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లోని అక్షయ కన్వెన్షన్‌లో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మెగా కన్వెన్షన్‌లో జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం యూఎస్ఏ జీటీఏ ఫౌండర్ చైర్మన్ కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, జీటీఏ తెలంగాణ ఫౌండర్ మల్లారెడ్డి, తెలంగాణ జీటీఏ ఆర్గనైజర్ జూపల్లి మంజులరావు, అతిథులు సమక్షంలో చేపట్టారు. అధ్యక్షులుగా వేల్పూరి సంపత్ రావు, కార్యదర్శిగా డాక్టర్ అశోక్ కుమార్, ఇతర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు.

## ఆదివరాహ సన్నిధితో ముక్కోటి ఏకాదశికి ఏర్పాటు

రామగిరి, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆదివరహ స్వామి సన్నిధిలో ఈ నెల 30న జరిగే ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ ఈవో కాంత రెడ్డి, ప్రధాన ఆచార్యులు వరప్రసాద్ తెలిపారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ నెల 30 ఉదయం 7 గంటల 30 నిమిషాలకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాలకడలిలో అవతరించిన శ్రీమన్నారాయణ స్వరూపమైన ఆదివరా హస్వామిని ఉత్తర ద్వార దర్శనం చేయడం వల్ల గ్రహదోషాలు, గృహదోషాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ పవిత్ర దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందం, మనశ్శాంతి లభిస్తాయని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ప్రత్యేక దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు, సిబ్బంది కోరుతూ, భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## మానవత్వాన్ని చాటుకున్న రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు మానవత్వాన్ని చాటుకున్నారు. గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు వెంటనే స్పందించి గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ప్రమాదానికి కారణమైన కారును, డ్రైవర్‌ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మానవత్వాన్ని చాటుతూ ఇన్‌స్పెక్టర్ చూపిన చొరవను స్థానికులు అభినందించారు. ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రతతో పాటు ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడిరది.



## 2వ రోజు తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు 2వ రోజు ఆదివారం కొనసాగింది. ఈ కార్యక్రమం ప్రవేశ్, ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన్‌లో టెస్ట్ నిర్వహిస్తారు. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్కౌట్ జెండా ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎస్.జ్యోతి, ఎగ్జామ్స్ లీడర్ ఆఫ్ కోర్స్ ప్రమోదిని, అమరజ్యోతి, శ్రీ రామ విద్యానికేతన్,



జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్, విశ్వ భారతి స్కూల్, గాయత్రి హై స్కూల్ పెద్దపల్లి, కేజీ బీవీ రామగిరి, ముత్తారం, పాలకుర్తి, సుల్తానాబాద్, కాకతీయ స్కూల్ మంథని నుంచి 76 గైడ్స్, 11మంది గైడ్ కెప్టెన్స్, శిశుమందిర్ హెచ్ఎం శ్రీధర్ రాజు, రఘుసింగ్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో హన్మాజీపేట ప్రభుత్వ పశువైద్యులు డాక్టర్ శ్రీనివాస్ కన్నుమూత

ప్రభాతవార్త, వేములవాడ రూరల్:

వేములవాడ రూరల్ మండల పరిధిలోని హన్మాజీపేట గ్రామ పశువైద్యుల డాక్టర్ పెద్దపురం శ్రీనివాస్ (43) శనివారం సాయంత్రం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన మరణవార్త తెలియగానే వేములవాడ గ్రామీణ మండల వ్యాప్తంగా విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. విధి నిర్వహణలో తన బాధ్యతలు పూర్తి చేసుకున్న తర్వాత కరీంనగర్‌లోని తన నివాసంలో ఉన్న శ్రీనివాస్ సాయంత్రం సమయంలో ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పడంతో, ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తక్షణమే ఆయన్ని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. డాక్టర్ శ్రీనివాస్ గత పది సంవత్సరాలుగా వేములవాడ ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో పశువైద్యునిగా విశేష సేవలు అందించారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో సైతం పశువులకు అనారోగ్యం చేసినప్పుడు, సమయంతో సంబంధం లేకుండా రైతులకు అందుబాటులో ఉంటూ అమూల్యమైన వైద్య సేవలు అందించేవారు. డాక్టర్ శ్రీనివాస్ అకాల మృతి పట్ల వేములవాడ గ్రామీణ మండలంలోని హన్మాజీ పేట సర్పంచ్ జంకె మధు, ఉప సర్పంచ్ అవునూరి శంకరవ్వ, లింగంపల్లి సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి, బొల్లారం సర్పంచ్ సండే సరి సౌజన్య మల్లికార్జున్, మల్లారం సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి, ఉప సర్పంచ్ కొంపల్లి శ్రీకాంత్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు, పశువైద్య శాఖ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో రాజన్న ఆలయం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు ఆదివారం సెలవు దినం కావడంతో రాజన్న ఆలయం వద్ద అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది రాజన్న ఆలయం ముందు అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నడిరోడ్డుపై పూల దుకాణం పెట్టుకున్న తోపుడు బండ్లను, దుకాణం దారులు రోడ్డుపై ముందుకు పెట్టడం వలన రాజన్న భక్తులకు ఇబ్బంది కలగడం జరుగుతుంది ఈ విషయాలను గమనించిన ట్రాఫిక్ ఎస్ఐ పూల తోపుడు బండ్లను, రోడ్డు మీదగా పెట్టుకున్న షాపు యజమానుల సామాన్లను సరి చేయించి రాజన్న భక్తులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ ని క్లియర్ చేశారు రాజన్న భక్తులకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ని అందరూ అభినందించారు

# నేటి నుండి అమల్లోకి యూరియా యాప్

వరంగల్ సిటీ డిసెంబర్28 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా లో సోమవారం(నేడు)నుండి యూరియా యాప్ అమలులోకి రానున్న ఒదున సమర్థవంతంగా అమలు చేయడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదివారం కలెక్టరేట్ నుండి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలోని వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏలు,వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూరియా యాప్ నిర్వహణలో వ్యవసాయ శాఖ,ఎరువుల డీలర్ల పాత్రను కలెక్టర్ కూలంకుశంగా వివరించారు.ఆండ్రాయిడ్ వర్షన్ స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు ముందుగా గూగుల్ ప్లే స్టోర్ లో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అని టైప్ చేసి యూరియా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.సొంత భూమిలో సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, నాన్‌డీఎస్ రైతులు తమ సెల్ ఫోన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ అయి,యాసంగి పంట వివరాలను నమోదు చేయాలని తెలిపారు.అనంతరం ఎరువుల డీలర్ల జాబితా,యూరియా బస్తాల స్టాక్ వివరాలు యాప్‌లో కనిపిస్తాయని,సాగుకు అవసరమైన యూరియాను దఫాల వారీగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యూరియా బుకింగ్ అనంతరం రైతుకు ఒక బుకింగ్ ఐడి నెంబర్ లభిస్తుందని పేర్కొన్నారు.రైతులు ఆ బుకింగ్ ఐడి నెంబర్‌తో పాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ తీసుకుని తాము యూరియా బుక్ చేసుకున్న డీలర్ వద్దకు వెళ్లి యూరియా పొందవచ్చని తెలిపారు.

# దేవంపల్లి గురుకులంలో విద్యార్థికి తీవ్ర గాయాలు

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కాశి పాక తనయ్ అనే విద్యార్థిని అదే తరగతికి చెందిన చరణ్ తేజ ముక్కుపై దాడి చేయగా తీవ్ర గాయాలయ్యా యి. దేవంపల్లి గురుకులంలో జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తన కుమారుని చరణ్ తేజ చితక బాధడంతో ముక్కు భాగం విరిగి రక్తస్రావం అయిందని వారి తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సి పాల్‌కు తెలిపిన ఎవరు పట్టించుకోలేదని బాధిత విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో తన కుమారుని చితకబాదిన చరణ్ తేజపై నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని మానకొండూర్ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేపట్టినట్లు కాశి పాక సుమలత సంపత్ తెలిపారు.

## చిగురుమామిడి ఎస్సైగా

# దూలం పృథ్వీధర్ గౌడ్

## -మండలంలో ఇష్టారాజ్యంగా బదిలీల పరంపర

చిగురుమామిడి, ప్రభాతవార్త :



చిగురుమామిడి ఎస్సైగా దూలం పృథ్వీధర్ గౌడ్ బదిలీ పై వస్తున్నట్లు పోలీస్ శాఖ ఉత్తర్వుల ద్వారా ఆదివారం రోజున తెలిసింది. కరీంనగర్ సీసీఆర్ బి లో విధులు నిర్వహించిన వీరు బదిలీ పై చిగురుమామిడి కి రావడం, ఇక్కడ పనిచేసిన ఆర్ సాయి కృష్ణ మానకొండూర్ మండలం నకు బదిలీ పై వెళ్తున్నట్లు తెలిసింది. అతి తక్కువ కాలం చిగురుమామిడి మండలం లో ఎస్సై గా పని చేసిన సాయికృష్ణ శాంతి భద్రతల పరిరక్షణ లో తనదైన ముద్ర వేసి మండల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. వీరి హయాంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించిన మంచి పేరు కూడా ఉన్నది. చిగురుమామిడి మండలం లో ఎస్సైల బదిలీలు నెలల వ్యవధి పరంపర ఇష్టారాజ్యంగా కొనసాగుతుతున్నట్లు మండలం లో జోరుగా చర్చలు వినిపిస్తున్నాయి.

# ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని కలిసిన ఎయిడెడ్ కళాశాలల పార్ట్‌టైం సిబ్బంది

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :




ఎయిడెడ్ కళాశాలల పార్ట్‌టైమ్ సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో, ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తమ సమస్యలపై ఎంఎల్సీ శ్రీపాల్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్ట్‌టైమ్ సిబ్బంది తమకు దీర్ఘకాలంగా ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా జీతాలపెంపు, ఉద్యోగ భద్రత కల్పించడం, అలాగే ప్రభుత్వ ఖజానా ద్వారా గవర్నమెంట్ కాంట్రాక్టు లెక్చరర్స్‌కు చెల్లిస్తున్న జీతాలను ఎయిడెడ్ కళాశాలల పార్ట్‌టైమ్ సిబ్బందికీ వర్తింపజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈఅంశాలపై ఎంఎల్సీ శ్రీపాల్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పార్ట్‌టైమ్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్ట్‌టైమ్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో మహాత్మా గాంధీ పేరును తొలగించద్దు

## -కాంగ్రెస్ నాయకుల ఆందోళనన

ప్రభాతవార్త కోనరావుపేట:



ఉపాధి హామీలో మహాత్మా గాంధీ పేరును తొలగించద్దని కాంగ్రెస్ నాయకుల ఆందోళన దేశ మాజీ ప్రధాని ప్రధానమంత్రి,డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కోనరావుపేట మండల కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు ఆదివారం కాంగ్రెస్ పార్టీనాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరోజ్ పాషా సర్పంచ్ మస్యూరి కాశీరాంలుమాట్లాడుతూ. ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరును తొలగించేకుట్రజరుగుతుందని దీనిని విరమించుకోవాల న్నారు, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని యు. పి ఏ ప్రభుత్వం సోనియా గాంధీ 2005 లో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చి పేదల పొట్ట కొట్ట డానికి బి.జె.పి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు,చట్టంలో మహాత్మా గాంధీ పేరును తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్ మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య మార్కెట్ డైరెక్టర్అజీమ్ పాషా మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి మాజీ డైరెక్టర్ రమేష్ రెడ్డి. నాయకులు బోయిన లింబయ్య సదానందం బుర్ర రవి. భగవంత రెడ్డి గొట్టే రవి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రభాత వార్త- కోనారావుపేట



మండల కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జాతీయ జెండాని ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా మాట్లాడుతూ. ఆనాడు కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే తెలంగాణ కు విముక్తి కలిగిందని అన్నారు. అలాగే తెలంగాణ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ఎంతో గొప్పదని కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల పార్టీ అన్నారు ఈ కార్యక్రమంలో. జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్ మార్కెట్ డైరెక్టర్ అజీమ్ పాషా మాజీ

# గతం ఎంతో ఘనం.. ప్రస్తుత ఫ్యాకల్టీపై పెద్ద బాధ్యత ఉంది

## -కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :

గతంఎంతో ఘనం – గోల్డెన్ జూబిలీ నేపథ్యంలో ప్రస్తుత ఫాకల్టీపై పెద్ద బాధ్యత ఉందని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ముగింపు సమావేశం హన్మకొండ బాలసముద్రంలోని కాజీ కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన ముగింపు సమావేశంలో పూర్వ విద్యార్థులు, అతిథులు, అధ్యాపకులు, విశ్రాంత ఉద్యోగులు, బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఉద్దేశించి ప్రసంగించారు. ఫార్మసీ కళాశాల ప్రారంభంలో పని చేసిన అధ్యాపకుల సేవలు మరువలేనివి అని కొనియాడారు.

# మహాత్మా గాంధీ పేరుని తొలగించడం హేయమైన చర్య

## ■ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల పేర్లను మార్చడమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పతనిగా పెట్టుకుంది అన్నారు. కేంద్రంలోని అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుపేదలకు ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించే ఉద్దేశంతో రూపొందించడం జరిగింది అన్నారు. ఈ పథకం ద్వారా కార్మికుల వలస జీవితాలు మెరుగుపడ్డాయి అన్నారు. యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ నిరుపేదల పక్షాన ఆలోచించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందిస్తే మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉండి అమలులోకి తీసుకువచ్చారు అన్నారు. మహాత్మా గాంధీ అంటే మాకు ప్రేమ ఉంది అంటూనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గాడ్సే వారసత్వాన్ని కొనసాగిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గాంధీ పేరు తొలగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లు మారుస్తూ తదనంతరం పథకాలను నిర్వీర్యం చేసే ఆలోచన చేస్తుంది. బీజేపీ పార్టీ వైఖరిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు యధావిధిగా ఉంచేలా తిరిగి పార్లమెంట్ ఉభయ సభల్లో సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయ, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, ఆడేపు చంద్రకళ, చందన, గడ్డం నరసయ్య, దేవయ్య బొప్ప దేవయ్య , నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజేందర్ రెడ్డి ఘన విజయం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎల్లాల రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించినట్లు ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారి బెజ్జంకి సంపూర్ణ చారి తెలిపారు. ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో మొత్తం ఓట్లు 169 గాను రాజేందర్ రెడ్డి 78 రాగా తన సమీప ప్రత్యర్థి బైరిరాజేష్ గౌడ్ పై 24 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడని తెలిపారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్ తన సమీప ప్రత్యర్థి పన్నాల లక్ష్మారెడ్డి పై 14 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. ఉపాధ్యక్షులుగా ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్ విజయం సాధించగా కోశాధికారిగా బోయినపల్లి శ్రీధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కదార్ల రంజిత్, సంయుక్త కార్యదర్శులుగా బద్దం నారాయణరెడ్డి, గంటే మహేష్ లు విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ గంగాధర్ (హరీష్) ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ విజయం సాధించారు. కేయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికల్లో ఎన్నికల అధికారులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ వ్యవహరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎన్నికల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఐక్యంగా ఉండి జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేయాలని కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 141 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం పోరాడడమే కాకుండా, స్వాతంత్రం అనంతరం దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి కీలకమని, దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి ప్రజల్లో చైతన్యం నింపిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా పని చేసిందని అన్నారు. ఇప్పటికే గత రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. పేద ప్రజల బాగు కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళిందని అన్నారు. రైతుల, పేదల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. మండలంలోని శాలపల్లి - ఇందిరానగర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...



హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం హుజురాబాద్ జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండల, పట్టణ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు 25లక్షల విలువ చేసే చెక్కులను ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కులు తీసుకున్న వారు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు.

# వేగవంతంగా ఆలయ విస్తరణ పనులు చేయాలి

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. ఆదివారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయ విస్తరణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి లోటు పాట్లు కలగకుండా, దర్శన సౌకర్యాలు, మౌళిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్కి టెక్ట్ సూర్యనారాయణ మూర్తి, ఐఐటి ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్అండ్‌బి, బిఎస్సీ ఎస్సీ అధికారులు రాములు, ఈ.నరసింహ చారి, దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారి సపతి నాయగం వల్లి నాయకం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డిఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్‌తోపాటు తదితరులున్నారు.

# 24 గంటల్లోనే హత్య కేసు చేదించి నిందితులను అరెస్టు చేసిన రూరల్ పోలీసులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్షి ్మపూర్ గ్రామంలో జరిగిన బుర్ర మహేందర్ హత్య కేసులో,నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.శనివారం తెల్లవారుజాముపెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ కళ్ళలో కళ్ళలో కారంచల్లి ఇనుప రాడ్,కర్రతో తలపై విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర రక్త గాయాలతో మహేందర్ మృతి చెందాడు మృతుడి తండ్రి బుర్ర శంకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,జగిత్యాల రూరల్ సి.ఐ డి.సుధాకర్ ,ఎస్సై ఆర్.ఉమా సాగర్ లతో కూడిన ప్రత్యేక బృందం కేసు దర్యాప్తు చేపట్టి లక్షీ ్మపూర్ గ్రామానికి చెందిన గర్వంద సంధ్య, గర్వంద రాజశేఖర్, గర్వంద నరేష్ గౌడ్, భైరవేణి సమతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు నిందితుల నుండి స్కోడా కార్, స్కూటీ, ఒక ఇనుప రాడ్, ఒక కర్ర, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు హత్యకు గల కారణా కారణాలను జగిత్యాల డిఎస్పి రఘు చందర్ మీడియాకు వివరించారు మృతుడు మహేందర్ ఇన్స్టాగ్రామ్ ద్వారా సమతతో పరిచయం ఏర్పరచుకొని అతను సమత సోదరి సంధ్య ఫోన్‌ను హ్యాక్ చేసి, ఆ నంబర్‌ను లేడీస్ శారీ కలెక్షన్ అనే వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేసి సంధ్యతో తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ, చాటింగ్ చేసేవాడు సమతకు పెళ్లి సంబంధం కుదిరిన విషయం తెలుసుకున్న మహేందర్,తనను పెళ్లి చేసుకోకపోతే సమత ఫోటోలు మార్ఫింగ్ చేసి కాబోయే భర్తకు పంపుతానని, అలాగే సంధ్యతో పాటు కుటుంబ సభ్యుల ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించడంతో ఈ విషయం సమత తన మామ గర్వంద నరేష్‌కు చెప్పి సహాయం కోరగా గతంలో ఒక మర్డర్ కేసులో నిందితుడుగా ఉన్న నరేష్, సంధ్య కొడుకు రాజశేఖర్ అతని ఇద్దరు స్నేహితులతో కలిసి మహేందర్‌ను చంపాలని నిర్ణయించుకున్నారు పక్కా పథకం ప్రకారం, సంధ్యతో ఫోన్ చేయించి మహేందర్‌ను లక్ష్మీపూర్ తన ఇంటి వద్దకు రప్పించారు అతను రాగానే,ముందుగా అనుకున్న ప్రణాళిక ప్రకారం ఇనుప రాడ్ కర్రలతో కొట్టి చంపారు 24 గంటల్లో కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన జగిత్యాల రూరల్ సిఐ డి.సుధాకర్, ఎస్సై ఆర్.ఉమాసాగర్ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# మానకొండూర్ ఎస్ఐ సాయి కృష్ణ



మానకొండూర్, ప్రభాతవార్త;

మానకొండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా ఆర్. సాయి కృష్ణ బదిలీపై వచ్చి నూతన బాధ్యతలు శనివారం చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన కే .స్వాతి సైదాపూర్ మండల ఎస్సైగా బదిలీపై వెళ్లారు. చిగురుమామిడి మండలం ఎస్సైగా పనిచేస్తున్న సాయి కృష్ణ మానకొండూరు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు.